విలేకరులు కావలెను
పెన్ సత్తా తెలుగు దినపత్రిక
ఆంధ్రప్రదేశ్ అన్ని జిల్లా లకి పెన్ సత్తా దినపత్రికలో పనిచేయుటకు జిల్లా స్టాప్ రిపోర్టర్లు, నియోజకవర్గ ఇంచార్జ్ లు, మండల రిపోర్టర్లు కావలెను. వార్తలు పెట్టే వారికే ప్రాధాన్యత.
ఫోన్ నెం : 9885315759



RNI:APTEL/2023/87729

# పెన్ సత్తా

ప్రశ్నించడం అందరి హక్కు...

PEN SATTA Telugu Daily





సంపుటి : 3 | సంచిక : 321 | ఎడిటర్ : చింతమనేని అనిల్ కుమార్ | సోమవారం 13 ఏప్రిల్ 2026 | పేజీలు : 08 | వెల : 03

Published from Vishakapatnam Circulated by Vijayawada, Ongole, Chittoor, Kadapa, Tirupati. Nandyal, Hyderabad, Ananthapur, Kurnool


# విస్తరిస్తున్న ప్రచండ వేసవి



- ముందే వస్తోంది.. నెమ్మదిగా వెళ్తోంది
- గత 60 ఏళ్లలో వేసవికాలం నిడివి 30 రోజులు పెరిగింది
- కొన్ని నగరాల్లో మరింత ఎక్కువగా పెరుగుతోంది
- బ్రిటిష్ కొలంబియా విశ్వవిద్యాలయ తాజా పరిశోధనలో వెల్లడి

హైదరాబాద్/అమరావతి

వేసవి వేడి తీవ్రత పెరగటమే కాదు.. వేసవికాలం కూడా ఏటేటా పెరుగుతోంది. మాడు పగిలే ఎండల రోజులు ఏటేటా ముందుగానే ప్రారంభమై, ఆలస్యంగా ముగుస్తూ, మరింత తీవ్రంగా మారుతున్నాయి. వేసవి రోజుల సంఖ్య 1960 నాటి కంటే 2023 మధ్యలో సుమారు 30 రోజులు పెరి గిందని కెనడాలోని బ్రిటిష్ కొలంబియా విశ్వవిద్యాలయం నిర్వహించిన తాజా పరిశోధనలో వెల్లడైంది. భూమధ్య రేఖ కు దగ్గరి దేశాల్లో 6 దశాబ్దాల క్రితంతో పోలిస్తే వేసవి కాలాలు ముందుగానే కాక మరింత ఆకస్మికంగా వస్తున్నాయని, ఎక్కువ కాలం కొనసాగుతున్నాయని, వేడితీవ్రత ఏటేటా మరింత పెరుగుతోందని శాస్త్రవేత్తలు అంచనా వేశారు. వాతావరణంలో వేగవంతమైన మార్పులు చోటుచేసుకోవటం వల్ల ప్రతికూల పరిస్థితులకు అనుగుణంగా మారే శారీరక సామర్థ్యాన్ని ఇది దెబ్బతీస్తోంది. ఈ తాజా అధ్యయనం వివరాలు 'ఎన్విరాన్‌మెంటల్ రీసెర్చ్ లెటర్స్'లో ప్రచురితమయ్యాయి. వేసవి రోజుల సంఖ్య తొలుత భూమిపై పెరిగాయి. ఆ తర్వాత సముద్రంలోనూ వివరాలు 2లో..



## దేశంలో ఒక తుక్డే-తుక్డే గ్యాంగ్ ఉంది

- సిలిగుఢి కారిడార్‌ను విడదీస్తామని 'తుక్డే-తుక్డే' గ్యాంగ్ బెదిరిస్తోంది
- తృణమూల్ కాంగ్రెస్‌పై తీవ్ర స్థాయిలో విరుచుకుపడిన ప్రధాని నరేంద్ర మోదీ
- ఉత్తర బంగాల్‌ను నిర్లక్ష్యం చేసి మదర్సాలకు సుమారు రూ. 6,000 కోట్లు కేటాయించారని విమర్శ
- వారు ఈశాన్య ప్రాంతాన్ని దేశం నుంచి వేరు చేయాలని కోరుకున్నారు

వివరాలు 6లో..

## పార్లమెంట్ ముందుకు మహిళా రిజర్వేషన్ బిల్లు!




- రాష్ట్రంలో భారీ బహిరంగ సభలు, ర్యాలీలకు ఏర్పాట్లు
- ఈ నెల 16, 17, 18 తేదీల్లో పార్లమెంటులో ప్రవేశపెట్టనున్న మహిళా రిజర్వేషన్ బిల్లు
- ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి దేశ మహిళల తరఫున కృతజ్ఞతలు తెలిపిన పురందేశ్వరి

6లో

## బిహార్‌లో కొత్త ప్రభుత్వ ఏర్పాటుకు రంగం సిద్ధం

- ఏప్రిల్ 13 తర్వాత ప్రక్రియ ప్రారంభం
- రాష్ట్రంలో కొత్త ప్రభుత్వం ఏర్పాటు చేయాల్సిన ఆవశ్యకత
- ఏప్రిల్ 13 తర్వాత ప్రక్రియ ప్రారంభం
- జేడీయూ జాతీయ కార్యనిర్వాహక అధ్యక్షుడు సంజయ్ కుమార్ ఝా వ్యాఖ్యలు

వివరాలు 6లో..





## అమర్‌నాథ్ యాత్ర జులై 3 నుంచి ప్రారంభం

- ఏప్రిల్ 15 నుంచి రిజిస్ట్రేషన్లు
- అమర్‌నాథ్ వార్షిక యాత్ర వివరాలను వెల్లడించిన జమ్ముకశ్మీర్ లెఫ్టినెంట్ గవర్నర్

వివరాలు 6లో..

# రైజింగ్ అమరావతి



- భవిష్యత్తులో పెట్టుబడులు ఇంకా పెరుగుతాయని రైతుల ఆశాభావం
- రాజధానిపై కూటమి ప్రభుత్వ చర్యలతో మంచి ఫలితాలు
- చాలా వేగంగా జరుగుతోన్న అమరావతి పనులు
- వైఎస్సార్సీపీ ప్రభుత్వంలో దెబ్బతిన్న అమరావతి ప్రతిష్ఠ
- అమరావతి బ్రాండ్‌ను చంద్రబాబు పునరుద్ధరిస్తున్నారన్న రాజధాని రైతులు

అమరావతి

రాజధానికి రాజముద్రతో అమరావతిపై కమ్ముకున్న మబ్బులు తొలగిపోయాయి. గతంలో వైఎస్సార్సీపీ ప్రభుత్వం తీసుకున్న 3 రాజధానుల వంటి నిర్ణయాలు ఎవరూ చేయకుండా అమరావతికి రాజ్యాంగబద్ధమైన రక్షణ లభించింది. ఫలితంగా రాజధాని అమరావతిలో పెట్టుబడులు పెట్టేందుకు ఆలోచిస్తున్న వారికి కూడా నమ్మకం కలిగింది. నిర్మాణ పనులు పట్టాలెక్కడం, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సానుకూల ధోరణి, చట్టబద్ధమైన గుర్తింపు రావడంతో పారిశ్రామికవేత్తలు పెట్టుబడులు పెట్టడానికి సానుకూల వాతావరణం ఏర్పడింది. ఈ పరిణామాలపై రాజధాని రైతులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. జగన్ కారణంగా దెబ్బతిన్న అమరావతి బ్రాండ్ ఇమేజ్‌ని పునరుద్ధరించి, పెట్టుబడిదారుల్లో విశ్వాసం వివరాలు 2లో..



## రూ.23 కోట్లతో 18 ఆలయాల అభివృద్ధి

- పుష్కరాలకు గోదావరి జిల్లాల్లోని పురాతన ఆలయాల అభివృద్ధి
- రూ.25 కోట్లతో పనులు: మంత్రి ఆనం
- కోటిలింగాల మహాదేవునిస్థలంలో పుష్కర పనులకు మంత్రి ఆనం శంకుస్థాపన
- ఉమ్మడి జిల్లాల్లో రూ.23 కోట్లతో 18 ఆలయాలను అభివృద్ధి చేస్తున్నట్లు వెల్లడి

వివరాలు 6లో..




## పేర్లు మార్చినంత మాత్రాన వాస్తవాలను మార్చలేరు

- అరుణాచల్‌ప్రదేశ్ అంశంలో చైనా తీరుపై భారత్ ఫైర్
- అరుణాచల్‌ప్రదేశ్‌లో పలు ప్రాంతాలకు చైనా పేర్లు పెట్టడంపై భారత్ మండిపాటు
- చైనా చర్యలను తీవ్రంగా ఖండించిన భారత్ అరుణాచల్‌ప్రదేశ్ ఎప్పటికీ భారత్‌లో అంతర్భాగమే: కేంద్రం

వివరాలు 6లో..

## మహిళా రిజర్వేషన్‌ను అమలుచేసే టైం వచ్చింది




- లోక్‌సభ, రాజ్యసభ ఫ్లోర్ లీడర్లకు ప్రధాని లేఖ
- మహిళా రిజర్వేషన్ చట్టంపై ప్రధాని మోదీ లేఖ
- మహిళా రిజర్వేషన్ బిల్లుల ఆమోదానికి ఎంపీలంతా ఏకం కావాలని పిలుపు
- లోక్‌సభ, రాజ్యసభ ఎంపీలకు బీజేపీ త్రీ లైన్ విప్

వివరాలు 6లో..

## మహిళల రిజర్వేషన్ అమలుకు కేంద్రం తొందరపాటు

- రాజకీయ లబ్ధి కోసమే: ప్రధానికి ఖర్గే లేఖ
- పార్లమెంట్ ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేయడంపై ఖర్గే కీలక వ్యాఖ్యలు
- రాజకీయ లబ్ధి కోసమే మహిళా రిజర్వేషన్ల చట్టం అమలుకు ప్రభుత్వం తొందరపెడుతోందని ఆరోపణలు
- ఈ మేరకు భారత ప్రధాని నరేంద్ర మోదీకి లెటర్

వివరాలు 6లో..



# రైజింగ్ అమరావతి

-మొదటిపేజీ తరువాయి

నెలకొల్పేందుకు కూటమి ప్రభుత్వం తీసుకున్నచర్యలు మంచి ఫలితాలనిచ్చాయి. ముఖ్యంగా అమరావతి చట్టబద్ధత బిల్లుపై పార్లమెంటు ఉభయసభలు రెండింటిలోనూ ఆమోదం పొందడంతో పాటు గెజిట్ కూడా విడుదల అయ్యింది. కేంద్రం, రాష్ట్రంలోనూ ఒకే కూటమి అధికారం ఉన్నాయి. దీంతో దిల్లీ అమరావతి బిల్లుపై ఆశించిన స్థాయిలో మద్దతు కూడాలభిస్తోంది. ఇది పెట్టుబడిదారుల్లో భరోసా నింపింది. ఎటుచూసినా రాజధాని పనులు జరుగుతుండడం వల్ల అమరావతి ప్రాంతం జీవకళను సంతరించుకుంటోంది. 20 వేలకు పైగా కార్మికులు రాత్రింబవళ్లు శ్రమిస్తున్నారు.

**తుదిమెరుగు దిద్దుకుంటున్నా భవనాలు**

ఏడంతస్తుల సీఆర్డీఏ భవనాన్ని, దానిపక్కనే మరో 4 భవనాలను ప్రీఫ్యాబ్రికేటెడ్ విధానంలో నిర్మించారు. సీఆర్డీఏ, ఏడీసీలతో పురపాలక శాఖ విభాగాలు అన్నీ అమరావతి నుంచే పని చేస్తుండటం గమనార్హం. ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు, గెజిటెడ్ అధికారులు, సివిల్ సర్వెంట్లు, ఎన్జీవోలు, నాలుగవ తరగతి ఉద్యోగుల కోసం అపార్ట్?మెంట్ టవర్ల నిర్మాణ పనులు కూడా శరవేగంగా జరుగుతున్నాయి. న్యాయమూర్తులు, మంత్రులు, ఉన్నతాధికారుల బంగ్లాల నిర్మాణాలు పూర్తియ్యాయి. ప్రస్తుతం వీటికి తుదిమెరుగు దిద్దుకుంటున్నాయి. ప్రధాన రహదారులతో పాటు జలాశయాలు, కాలువల నిర్మాణ పనులు మరింత వేగం పుంజుకున్నాయి.

**అమరావతి నిర్మాణాన్ని ఇక ఎవరూ ఆపలేరు**

ఐకానిక్ భవనాలుగా నిర్మిస్తున్న శాసనసభ, హైకోర్టు, సచివాలయం, హెచ్?ఓడీ కార్యాలయాల టవర్లను రెండు సంవత్సరాలలోగా పూర్తి చేయాలనే లక్ష్యాన్ని నిర్దేశించారు. అమరావతి క్యాంటమ్ వ్యాలీ భవనాన్ని 50 ఎకరాల్లో నిర్మిస్తున్నారు. ఈ భవనాన్ని 2027 డిసెంబర్ నాటికి పూర్తి చేయనున్నారు. వాటి కార్యకలాపాలు ప్రారంభించేందుకు ఇప్పటికే గడువు కూడా నిర్దేశించారు. అమరావతి నిర్మాణాన్ని ఇక ఎవరూ ఆపలేరన్న నమ్మకాన్ని బ్యాంక్?లు, రుణ వితరణ సంస్థలు, పెట్టుబడిదారుల్లో కలిగించాయి. అమరావతిలో రూ.44,600 కోట్లు పెట్టుబడులు పెట్టేందుకు విశాఖలో సీఐఐ భాగస్వామ్య సదస్సు జరిగింది. ఈ సదస్సులో పలు సంస్థలు ఒప్పందాలు కుదుర్చుకున్నాయి.

2014 నుంచి 2019 మధ్య ప్రభుత్వ, ప్రభుత్వరంగ, ప్రైవేటు సంస్థలు భూములు తీసుకున్నాయి. కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ చేతుల మీదుగా ఒకేరోజు 15 బ్యాంకులకు సంబంధించిన కార్యాలయాల నిర్మాణానికి



శంకుస్థాపన జరిగింది. ఎస్ఆర్ఎం యూనివర్సిటీలకు ప్రభుత్వం మరో 100 ఎకరాలు చొప్పున కేటాయించింది. దీంతో విస్తరణ ప్రణాళికలు కూడా అమలు చేస్తున్నాయి. భవిష్యత్తులో పెట్టుబడులు ఇంకా పెరుగుతాయనే భరోసా రైతుల్లో వ్యక్తమవుతోంది.

**మరిన్ని నిధులు సమకూర్చుకోవాలి**

రాజధానికి తీసుకునే రుణాలు ఎఫ్?ఆర్?బీఎం పరిధిలోకి రాకుండా కేంద్ర ప్రభుత్వం మినహాయింపులు ఇచ్చింది. ఇప్పటికే బ్యాంకులు, ఆర్థిక సంస్తల నుంచి మొత్తంగా రూ.40,887 కోట్లు రుణం అందింది. ౼ా౯ా.ఖీ.జ. మరో రూ.1,500 కోట్లు, ప్రపంచ బ్యాంకు, ఏడీబీ నుంచి మరో రూ.14 వేల కోట్లు రుణానికి ప్రతిపాదనలు పంపించారు. రైతులకు స్థలాలు కేటాయించారు. మిగిలిన భూముల్ని విక్రయిస్తున్నారు. ఇప్పటికే బాండ్లు వంటి మార్గాల్లో మరిన్ని నిధులు సమకూర్చుకోవాలని సీఆర్డీఏ తలపోస్తోంది.

రాజధాని మీదుగా విజయవాడ బైపాస్ రహదారి నిర్మించగా, అది అందుబాటులోకి కూడా వచ్చింది. అమరావతి ఓఆర్?ఆర్? ప్రాజెక్టును 189.4 కి.మీ. పొడవునా 6 లైన్ల యాక్సెస్ కంట్రోల్డ్ రహదారిగా చేపట్టేందుకు కేంద్ర ప్రభుత్వం అంగీకరించింది.దీనికి డీపీఆర్? సిద్ధమవుతోంది. భూసేకరణ మొదలైంది. తెలంగాణలోని ఎర్రుపాలెం నుంచి రాజధాని అమరావతి మీదుగా నంబూరు వరకు 57 కి.మీ. మేర రైల్వే లైన్ నిర్మాణానికి త్వరలో టెండర్లు పిలవనున్నారు. ఇటీవలే అమరావతిలో పొట్టి శ్రీరాములు భారీ కాంస్య విగ్రహం ఆవిష్కరించారు. ఇలాంటివి మరికొన్ని త్వరలో ప్రారంభానికి సిద్ధమవుతున్నాయి. వైఎస్సార్సీపీ ప్రభుత్వంలో దెబ్బతిన్న అమరావతి ప్రతిష్టను కూటమి ప్రభుత్వం పునరుద్ధరించగలిగిందని రైతులు అంటున్నారు.

**సుర్బానా-జురాంగ్ సంస్థకు బాధ్యతలు**

బిట్స్ అమరావతి క్యాంపస్‌ని వెయ్యి కోట్లతో నిర్మిస్తోంది. ఎక్స్?ఎల్?ఆర్?ఐ, నేషనల్? లా యూనివర్సిటీ వంటి ప్రముఖ విద్యా సంస్థలు త్వరలోనే నిర్మాణాలు ప్రారంభించనున్నాయి. రూ.600 కోట్లతో ఏపీ ఎన్ఆర్టీ భవనం నిర్మిస్తున్నారు. ఐటీ టవర్ల నిర్మాణానికి ఎల్? అండ్ టీ సంస్థకు 10 ఎకరాలు కూడా కేటాయించింది. పలు హోటళ్లు, ఆస్పత్రులు, స్కూళ్లకు ప్రభుత్వం స్థలాలిచ్చింది. త్వరలోనే నిర్మాణాలు ప్రారంభించనున్నాయి. రాజధాని 2వ దశలో భాగంగా ఇంటర్నేషనల్ విమానాశ్రయం, స్పోర్ట్స్ సిటీ ప్రాజెక్టుల కోసం 2వ విడత భూ సమీకరణ కూడా మొదలైంది. 7 గ్రామాల్లోని రైతుల నుంచి 16,562 వేల ఎకరాలను సీఆర్డీఏ సమీకరిస్తోంది. మొత్తం 709 చదరపు కి.మీ. ప్రాంతానికి మాస్టర్ ప్లాన్ రూపకల్పన చేసింది. అదే విధంగా వాటి బాధ్యతను సింగపూర్‌కి చెందిన సుర్బానా-జురాంగ్ సంస్థకు అప్పగించింది. అమరావతికి అన్నీ మంచి శకునములే అన్నట్లుగా పరిస్థితి ఉంది.

# టీడీపీలో థర్డ్ జనరేషన్..3.0

**విజయవాడ :** తెలుగుదేశం పా జాతీయ ప్రధాన కార్యదర్శి , మంత్రి నారా లోకేష్ పార్టీ సంస్థాగత నిర్మాణంపై తనదైన ముద్ర వేస్తున్నారు. పార్టీని సాంకేతికంగా పరిపుష్టం చేస్తూ, అట్టడుగు స్థాయి కార్యకర్తలతో నేరుగా సంబంధాలు నెలకొల్పుకుంటూ ఎఆఖ 3.0 అనే కొత్త అధ్యాయానికి శ్రీకారం చుట్టారు. లోకేష్ ఇటీవలే ఎఆఖ 3.0 వెర్షన్‌ను లాంచ్ చేశారు. ఇది కేవలం ఒక నినాదం కాదు, పార్టీని మరింత శక్తివంతంగా, జవాబుదారీతనంతో నడిపించే ఒక వ్యవస్థ. ఇందులో భాగంగా కార్యకర్తలకు నేరుగా గుర్తింపు ఇవ్వడం, వారి పనితీరును అంచనా వేయడం వంటి అంశాలకు ప్రాధాన్యత ఇస్తున్నారు. పార్టీని ఒక నాయకులను తయారు చేసే విశ్వవిద్యాలయం గా తీర్చిదిద్దాలని, ఏడాదికి కనీసం 300 రోజుల పాటు శిక్షణ కార్యక్రమాలు నిర్వహించాలని ఆయన లక్ష్యంగా పెట్టుకున్నారు.పార్టీలో క్రమశిక్షణ విషయంలో లోకేష్ చాలా కఠినంగా వ్యవహరిస్తున్నారు. ఇటీవల మళ్లీ గెలవాలంటే ప్రజల మధ్యే ఉండాలి అని ఎమ్మెల్యేలకు స్పష్టమైన హెచ్చరికలు జారీ చేశారు. రెవెన్యూ వ్యవహారాల్లో జోక్యం చేసుకున్నా, ఇసుక లేదా ఇతర అక్రమ రవాణాలో పాల్గొన్నా సహించేది లేదని తెగేసి చెప్పారు. నియోజకవర్గాల్లో ఎమ్మెల్యేల పనితీరును, ప్రజల్లో వారికున్న ఇమేజ్‌ను ఎప్పటికప్పుడు సర్వేల ద్వారా అంచనా వేస్తూ, గ్రాఫ్ పడిపోయిన వారికి క్లాస్ తీసుకుంటున్నారు. ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకోవడానికి లోకేష్ నిర్వహిస్తున్న ప్రజా దర్బార్ నిర్వహిస్తున్నారు. ఇప్పటికే 85కు పైగా ప్రజా దర్బార్‌లు నిర్వహించి, వేలాది మంది అర్జీలను స్వయంగా స్వీకరించారు. మంగళగిరిలోని పార్టీ కార్యాలయంలో ఉదయాన్నే అందుబాటులో ఉంటూ, ప్రజల నుండి వచ్చే ఫిర్యాదులను పరిష్కరించేందుకు అధికారులతో నేరుగా మాట్లాడుతున్నారు. ఇది కేవలం సామాన్య ప్రజలకే కాకుండా, పార్టీ కార్యకర్తలకు కూడా తమ నాయకుడిని నేరుగా కలిసే ధైర్యాన్ని ఇస్తోంది.సాంకేతికతపై పట్టున్న లోకేష్, పార్టీ పర్యవేక్షణ కోసం ఓఎ ఎఆఖ యాప్‌ను సమర్థవంతంగా వాడుతున్నారు. ఈ యాప్ ద్వారా క్షేత్రస్థాయిలో ఏ కార్యకర్త చురుగ్గా ఉన్నారో, ఏ బూత్ స్థాయిలో పార్టీ బలహీనంగా



ఉందో డేటా రూపంలో విశ్లేషిస్తున్నారు. పనితీరు ఆధారంగానే పదవులు, గుర్తింపు ఉంటాయని స్పష్టం చేయడం ద్వారా పార్టీలో సమర్థులకు ప్రాధాన్యత లభిస్తోంది. పారిశ్రామిక వేత్తల తరహాలో డాష్ బోర్డ్ మేనేజ్‌మెంట్ ద్వారా పార్టీ వ్యవహారాలను పర్యవేక్షించడం ఆయన పనితీరుకు నిదర్శనం. కష్టకాలంలో పార్టీ జెండా మోసిన కార్యకర్తలను లోకేష్ కంటికి రెప్పలా కాపాడుకుంటున్నారు. వైసీపీ హయాంలో కేసులు ఎదుర్కొన్న వారిని ఆదుకోవడంతో పాటు, పార్టీ ఆవిర్భావ దినోత్సవం వంటి వేదికలపై సామాన్య కార్యకర్తలకు సీనియర్ నేతలతో సమానంగా గౌరవం కల్పిస్తున్నారు. పదవులు మూడు సార్లు మాత్రమే అనే కొత్త ప్రతిపాదన ద్వారా కొత్త రక్తాన్ని పొలిట్‌బ్యూరో స్థాయికి చేర్చాలని ఆయన చూస్తున్నారు. ఇది యువ నాయకత్వంలో కొత్త ఉత్సాహాన్ని నింపుతోంది.లోకేష్ కేవలం చంద్రబాబు వారసుడిగా కాకుండా, తనకంటూ ఒక సొంత పనితీరు బ్రాండ్ ను సృష్టించుకున్నారు. అడ్మినిస్ట్రేషన్‌లో చురుగ్గా ఉంటూనే, పార్టీ యంత్రాంగాన్ని 24/7 అలెర్ట్‌గా ఉంచడంలో ఆయన సఫలీకృతమవుతున్నారు. లోకేష్ అనుసరిస్తున్న ఈ కార్పొరేట్ తరహా రాజకీయ వ్యూహం, అట్టడుగు స్థాయి కార్యకర్తలతో ఉన్న అనుబంధం టీడీపీని రాబోయే దశాబ్ద కాలానికి సిద్ధం చేస్తోందని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు.

## ఏపీలో చిన్నారులకు సోషల్ మీడియా బ్యాన్

**నెల్లూరు :** ఏపీలో 13 ఏళ్ల పిల్లలకు సోషల్ మీడియా బ్యాన్ చేయటంపై ప్రభుత్వం ఫోకస్ పెటటింది. ఇప్పటికే ప్రాథమికంగా కసరత్తు చేయగా? త్వరలోనే విధివిధానాలు తయారుచేసి, ముసాయిదా చట్టాన్ని సిద్ధం చేయనున్నారు.ఇదే అంశంపై తాజాగా ఐటీ మంత్రి నారా లోకేశ్ సమీక్షించారు. చిన్నపిల్లలను సోషల్ మీడియాకు దూరంగా ఉంచేందుకు విధివిధానాల తయారీ, చట్టరూపకల్పనపై మంత్రుల బృందం చర్చించింది పిల్లలకు వయసు ఆధారిత కంటెంట్ ను అందుబాటులో ఉంచేవిధంగా విధివిధానాలను రూపొందించాలని అధికారులను ఆదేశించారు. సోషల్ మీడియాలో మహిళలపట్ల అవమానకరమైన, విద్వేషపూరిత వ్యాఖ్యలు చేసే వారిపై కఠినంగా వ్యవహరిస్తామన్నారు. పిల్లల డిజిటల్ భద్రత, శ్రేయస్సు, లీగల్ మెకానిజం ఫ్రేమ్ వర్క్ పై ఇతర రాష్ట్రాలు, దేశాల్లో అనుసరిస్తున్న అత్యుత్తమ విధానాలను అధికారులు అధ్యయనం చేయాలన్నారు.పిల్లలను సెన్సిటివ్ కంటెంట్ కు దూరంగా ఉంచడంపై ఆస్ట్రేలియా, సింగపూర్, డెన్మార్క్ వంటి దేశాల్లో అమలు చేస్తున్న విధానాలను అధ్యయనం చేయాలని మంత్రి నారా లోకేశ్ సూచించారు. పిల్లలపై సోషల్ మీడియా ప్రభావంపై పెద్దఎత్తున అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తామని ప్రకటించారు. నో బ్యాగ్ డే రోజున ఉపాధ్యాయులు విద్యార్థులకు, ప్రతిఏటా రెండుసార్లు నిర్వహించే మెగా పిటిఎంలో కూడా తల్లిదండ్రులు, విద్యార్థులకు సోషల్ మీడియా దుష్ప్రభావాలపై అవగాహన కల్పిస్తామన్నారు. వయసు నిర్ధారణ కోసం డిజిలాకర్ తో కూడిన ఏజ్ టోకెన్ ల వినియోగంపై అధ్యయనం చేయాల్సిందిగా మంత్రి లోకేశ్ అధికారులకు సూచించారు. ప్రజాభిప్రాయం అనంతరం కేంద్రప్రభుత్వ చట్టపరిధిలోని అంశాలపై నివేదికను అందజేస్తామని తెలిపారు. ఈ సందర్భంగా సున్నితమైన కంటెంట్ ను చిన్నపిల్లలకు దూరంగా ఉంచడంపై విధివిధానాలు, ఫిర్యాదులపై తీసుకుంటున్న చర్యలను వివిధ సోషల్ మీడియా ప్లాట్ ఫాంల ప్రతినిధులు మంత్రుల బృందానికి వివరించారు. ఐటీ చట్టంలోని సెక్షన్ ? 46 కింద న్యాయ నిర్ణయాధికారిని వెంటనే నియమించేందుకు చర్యలు చేపట్టాలని ఆదేశించారు.13 ఏళ్లలోపు పిల్లలను సోషల్ మీడియాకు దూరంగా ఉంచడంపై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రాథమికంగా కసరత్తు చేస్తోంది.

## రూ.23 కోట్లతో 18 ఆలయాల అభివృద్ధి

రాష్ట్రంలో గోదావరి పుష్కరాలు వచ్చే సంవత్సరం జూన్ 26వ తేదీ నుంచి జులై 7వ తేదీ వరకు జరగనున్నాయి. ఈ పుష్కరాలను ఘనంగా నిర్వహించేందుకు ప్రభుత్వం అన్ని చర్యలు చేపట్టిందని దేవదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి చెప్పారు. వచ్చే గోదావరి పుష్కరాలకు కోనసీమ జిల్లాలోని పురాతన ఆలయాలను అభివృద్ధి చేసేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. సీఎం చంద్రబాబుకి కృష్ణ, గోదావరి పుష్కరాలు నిర్వహించడంలో విశేష అనుభవం ఉందని ఆయన ఆధ్వర్యంలోనే మరోసారి విజయవంతంగా నిర్వహిస్తామని చెప్పారు. సుమారు 10 కోట్ల మంది భక్తులు గోదావరి పుష్కరాలలో పుణ్యస్నానాలు ఆచరిస్తారని అంచనా వేశారు. అందుకు తగ్గట్లుగానే పనులు చేపడుతున్నట్లు మంత్రి ఆనం రామనారాయణరెడ్డి రాజమహేంద్రవరంలో చెప్పారు.

కోటిలింగాల ఘాట్ పందిరి మహదేవుని సత్రం వద్ద 9 కోట్ల 55 లక్షల రూపాయలు నిధులతో చేపట్టిన ఆరు పనులకు ఎంపీ పురందేశ్వరి, ఎమ్మెల్సీ సోము వీర్రాజు, ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ తదితరుతో కలిసి మంత్రి ఆనం శంకుస్థాపన చేశారు. అదేవిధంగా గోదావరి జిల్లాలో 43 ఆలయాల్లో రూ. 51 కోట్ల 79 లక్షలు నిధులతో అభివృద్ధి పనులు చేపట్టామని మంత్రి రామనారాయణ రెడ్డి వివరించారు. ఈ సందర్భంగా గోదావరి మహా పుష్కరాలకు తిరుమల తిరుపతి దేవస్థానం నుంచి 200 కోట్ల రూపాయల నిధులు మంజూరు చేయాలని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లాలని మంత్రికి ఎమ్మెల్సీ సోమిరాజు సూచించారు. అనంతరం అంబేద్కర్ కోనసీమ జిల్లాలోని వాడపల్లి, మందపల్లి శనేశ్వరస్వామి ఆలయాల్లో మంత్రి ఆనం రామనారాయణరెడ్డి రూ.16.20 కోట్లతో చేపట్టబోయే అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. వాడపల్లి శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆలయం వద్ద రూ.12 కోట్లతో నిర్మించనున్న 54 గదులు, 4 డార్మెట్రీలతో శ్రీనివాసం నిర్మాణానికి, మందపల్లి మందేశ్వర శనీశ్వరస్వామివారి ఆలయం వద్ద రూ.3 కోట్లతో నిర్మించనున్న తైలాభిషేకం భవనం, రూ.1.20 కోట్లతో నిర్మించనున్న శాశ్వత అన్నదాన భవనం నిర్మాణానికి మంత్రి ఆనం శంకుస్థాపనలు చేశారు. ఈ క్రమంలో మంత్రి ఆనం మాట్లాడుతూ గోదావరి పుష్కరాల కోసం జిల్లాలో రూ.23 కోట్ల 79 లక్షలతో 18 ఆలయాలను అభివృద్ధి చేస్తున్నట్లు తెలిపారు. కామన్ గుడ్ ఫండ్ కింద 24 ఆలయాలకు రూ.25 కోట్లుతో పనులు మంజూరు చేయడం జరిగిందన్నారు. అంబేద్కర్ కోనసీమ జిల్లాలో ధూప దీప నైవేద్యాలకు 202 ఆలయాలకు రూ.10,000 చొప్పున రూ.2 కోట్ల 42 లక్షలు ప్రతి నెల విడుదల చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే బండారు సత్యానందరావు, దేవాదాయశాఖ కమిషనర్ కె. రామచంద్రమోహన్, కూటమి నేతలు పాల్గొన్నారు.

**10 కోట్ల మంది భక్తుల పుణ్యస్నానాలు**

మరోవైపు గోదావరి పుష్కరాలు వచ్చే సంవత్సరం జూన్ 26వ తేదీ నుంచి జులై 7వ తేదీ వరకు జరగనుండగా, వీటిలో కీలక రోజుల్లో (పీక్ డేస్) సగటున కోటి మంది చొప్పున పుష్కర స్నానాలు చేస్తారని అధికారులు అంచనా వేస్తున్నారు. పుష్కరాలు మొదలయ్యే రోజు, చివరి రోజు, వారాంతాలైన శని, ఆదివారాలు, అమావాస్య రోజున సుమారు కోటి మంది చొప్పున భక్తులు వస్తారని అధికారులు భావిస్తున్నారు. ఆరు జిల్లాల పరిధిలో మొత్తంగా ఏర్పాటుచేసే ఘాట్లలో సుమారు 8 నుంచి 10 కోట్ల మంది పుణ్యస్నానాలు చేస్తారని అధికారులు లెక్కలు వేశారు. 2015వ సంవత్సరంలో జరిగిన పుష్కరాల్లో దాదాపు 4.86 కోట్ల మంది పుణ్యస్నానాలు చేశారు. అత్యధికంగా 2015వ సంవత్సరం జులై 18న 58.26 లక్షలు, 19వ తేదీన 56.23 లక్షల మంది భక్తులు వచ్చారు. వీటన్నింటినీ దృష్టిలో పెట్టుకొని అధికారులు ప్రత్యేక ఏర్పాట్ల కోసం ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు.

## పార్లమెంట్ ముందుకు మహిళా రిజర్వేషన్ బిల్లు!

మహిళలకు చట్టసభల్లో 33 శాతం రిజర్వేషన్ కల్పించే బిల్లు పార్లమెంటులో ఆమోదం పొందుతుందని రాజమహేంద్రవరం ఎంపీ పురందేశ్వరి చెప్పారు. ఈ నెల 16, 17, 18 తేదీల్లో పార్లమెంటులో మహిళా రిజర్వేషన్ బిల్లు ప్రవేశపెడతారని తెలిపారు. దేశంలో సగభాగం మహిళలు ఉన్న ఇప్పటివరకు చట్టసభల్లో సరైన ప్రాతినిధ్యం లభించలేదన్నారు. కానీ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఆధ్వర్యంలో త్వరలో మహిళా రిజర్వేషన్ బిల్లు ఆమోదయోగ్యం లభించడం సంతోషకరమైన విషయం అన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి దేశ మహిళల తరఫున పురందేశ్వరి కృతజ్ఞతలు తెలిపారు. మహిళల కోసం కేంద్ర ప్రభుత్వం అనేక పథకాలు అమలు చేస్తోందని వివరించారు. మహిళలు రాజకీయాల్లోకి మరింత చురుగ్గా రావాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు. కేరళ ఎన్నికల్లో బీజేపీకి సీట్లు, ఓట్లు పెరగనున్నాయని పురందేశ్వరి తెలిపారు. కూటమి మహిళా నాయకులతో కలిపి రాజమహేంద్రవరంలో మీడియాతో మాట్లాడారు.

దేశ చరిత్రలో మహిళా రిజర్వేషన్ బిల్లు- నారీశక్తి వందన్ అధినీయం ఆమోదం పొందడం ఒక చారిత్రాత్మక ఘట్టమని, ఇది మహిళా లోకానికి ప్రధాని మోదీ అందించిన గొప్ప వరమని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్, మహిళా మోర్చా రాష్ట్ర అధ్యక్షురాలు నిషిదా రాజు తదితరులు కొనియాడారు. సెప్టెంబర్ 2023లో కొత్త పార్లమెంట్ భవనంలో ప్రవేశపెట్టిన ఈ బిల్లు, స్త్రీ శక్తికి దక్కిన గౌరవమని పేర్కొన్నారు. గతంలో ఎన్నో అడ్డంకులు ఎదుర్కొన్న ఈ బిల్లును ప్రధాని పట్టుదలతో ఉభయ సభల్లో 99.9% మద్దతుతో ఆమోదింపజేశారని విజయవాడ బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన పేర్కొన్నారు.

**2029 నాటికి పూర్తి స్థాయిలో రిజర్వేషన్లు**

సుమారు 750 మంది సభ్యులలో కేవలం ఇద్దరు మాత్రమే దీనిని వ్యతిరేకించడం ఈ బిల్లు పట్ల ఉన్న జాతీయ ఏకాభిప్రాయానికి నిదర్శనమని పీవీఎన్ మాధవ్ అన్నారు. 1996, 2010లో కాంగ్రెస్ ప్రభుత్వం ఈ బిల్లును తెచ్చినా, చిత్తశుద్ధి లేకపోవడం కుట్రల వల్ల లోక్‌సభలో ఆమోదం పొందలేకపోయిందని విమర్శించారు. జనాభా లెక్కలు, నియోజకవర్గాల పునర్విభజన ప్రక్రియ పూర్తి చేసి 2029 ఎన్నికల నాటికి మహిళా రిజర్వేషన్లను పూర్తి స్థాయిలో అమలు చేయడమే లక్ష్యమని స్పష్టం చేశారు. ఈ విజయాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు విశాఖపట్నం, రాజమండ్రి, విజయవాడ, తిరుపతిలో భారీ బహిరంగ సభలు, మహిళా స్కూటీ ర్యాలీలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ప్రజల మద్దతు కోసం సిగ్నేచర్ వాల్స్, మిస్డ్ కాల్ క్యాంపెయిన్ నిర్వహిస్తున్నామని, మగవారు కూడా పెద్ద ఎత్తున మద్దతు తెలపాలని కోరారు. ఈ బిల్లులోని క్లాజులకు సంబంధించి అవసరమైన సవరణలు చేసేందుకు ఈనెల 16, 17, 18 తేదీల్లో జరిగేపార్లమెంట్ ప్రత్యేక సమావేశాల్లో చర్యలు తీసుకుంటారన్నారు. బిల్లుతో మహిళల జీవితాల్లో వెలుగులు : ముద్రా యోజన, స్టాండప్ ఇండియా, ఉజ్వల యోజన వంటి పథకాల ద్వారా మహిళలు ఇప్పటికే ఆర్థికంగా ఎదిగారని, ఆవాస్ యోజన ద్వారా ఇళ్లపై యాజమాన్య హక్కులు కల్పించి మోదీ ప్రభుత్వం భద్రతనిచ్చిందని మాధవ్ తెలిపారు. 2047 నాటికి భారత్‌ను వికసిత భారత్?గా మార్చడంలో మహిళల భాగస్వామ్యం కీలకమని, ఆర్టికల్ 370 రద్దు, ట్రిపుల్ తలాక్ రద్దు వలె ఈ బిల్లు కూడా మహిళల జీవితాల్లో వెలుగులు నింపుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమాలను కేవలం పార్టీ పరంగానే కాకుండా, కూటమి పార్టీలైన తెలుగుదేశం వంటి మిత్రపక్షాలతో కలిసి పార్టీలకు అతీతంగా మహిళా సాధికారత కోసం ముందుకు తీసుకెళ్తామని ప్రకటించారు.

## కర్నూలులోనే మూడు ప్రధానా కార్యాలయాలు

**కర్నూలు :** కర్నూలులోని రాష్ట్ర వక్ఫ్ ట్రిబ్యునల్ అమరావతికి తరలించాలని దాఖలైన పిల్‌ను హైకోర్టు కొట్టేసింది. వక్ఫ్ ట్రిబ్యునల్‌ను అమరావతిలో కొనసాగించాలని ప్రభుత్వం నిర్ణయించినట్లు కోర్టుకు లాయర్ తెలిపారు. మరోవైపు లోకాయుక్త, మానవ హక్కుల కమిషన్ కార్యాలయాలను కూడా కర్నూలులోనే కొనసాగిస్తామని ప్రభుత్వం తెలిపింది. 2021లో కార్యాలయాల తరలింపు పిల్‌లు దాఖలయ్యాయి. తాజాగా ప్రభుత్వ క్లారిటీ ఇవ్వడంతో ఈ మూడు ముఖ్యమైన కార్యాలయాలు కర్నూలులోనే కొనసాగనున్నాయి. కర్నూలులోనే వక్ఫ్ ట్రిబ్యునల్, లోకాయుక్త, మానవ హక్కుల కమిషన్ (హెచ్ఆర్సీ) కార్యాలయాలు కొనసాగుతాయని ఏపీ ప్రభుత్వం క్లారిటీ ఇచ్చింది. ఏపీ హైకోర్టులో రాష్ట్ర వక్ఫ్ ట్రిబ్యునల్ తరలింపుపై పిల్ దాఖలైంది.. కర్నూలులో ఉన్న వక్ఫ్ ట్రిబ్యునల్‌ను అమరావతికి తరలించేలా ఆదేశాలు ఇవ్వాలని 2021లో సామాజిక కార్యకర్త మహ్మద్ ఫరూఖ్ షిబ్లి హైకోర్టును కోరారు. ట్రిబ్యునల్ మినహా వక్ఫ్‌బోర్డు, తదితర మైనారిటీ సంస్థలన్నీ విజయవాడలో ఉన్నాయని పిటిషనర్ తరఫు లాయర్ కోర్టులో వాదనలు వినిపించారుపరిపాలనా సౌలభ్యం కోసం ట్రిబ్యునల్‌ను అమరావతికి తరలించాలని పిటిషనర్ తరఫు లాయర్ కోరారు. వక్ఫ్ సంస్థలు, ఆస్తులు, వివాదాలకు సంబంధించిన ఎక్కువ కేసులు కర్నూలుతో పాటుగా చుట్టుపక్కల జిల్లాల్లో ఉన్నాయని ప్రభుత్వం తరఫున లాయర్ వాదించారు. హైకోర్టు కూడా వక్ఫ్ ట్రిబ్యునల్ కర్నూలులో ఉండటంలో న్యాయం ఉందని అభిప్రాయపడింది..

# ప్రజా ఆరోగ్య పరి రక్షణే ప్రభుత్వ లక్ష్యం






- మంత్రి సత్యకుమార్ యాదవ్.
- వైద్య రంగంలో విప్లవాత్మక మార్పులు
- వైద్య ఆరోగ్య శాఖ మంత్రి

**విశాఖపట్నం, పెన్ సత్తా, ఏప్రిల్ 12:** పేద ప్రజలకు కార్పొరేట్ స్థాయి వైద్య సేవలను చేరువ చేయడమే ప్రభుత్వ ప్రధాన ధ్యేయమని, రాష్ట్రంలో వైద్య రంగం గత రెండేళ్లలో అద్భుత మైన వృద్ధిని సాధించిందని వైద్య ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖా మంత్రి సత్య కుమార్ యాదవ్ అన్నారు. ఆదివారం విశాఖపట్నం లోని చెస్ట్ అండ్ కమ్యూనికబుల్ డిసీజెస్ ఆసుపత్రిలో ఎండో బ్రాంకియల్ అల్ట్రా సౌండ్ మెషీన్ (ఈబుస్)తో వాటర్ ఫౌంటెన్ ల తో పాటు పలు అభివృద్ధి కార్యక్రమాలను జిల్లా కలెక్టర్ అభిషిక్త్ కిషోర్ తో కలసి మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో మంత్రి సత్య కుమార్ యాదవ్ మాట్లాడుతూ తెలుగు రాష్ట్రాల్లో ఈ అల్ట్రా సౌండ్ మిషన్ మొదటిదని, దీనివల్ల ఈ ప్రాంతం లోని ప్రజలకు ఎంతో ఉపయోగ పడుతుందన్నారు. గడిచిన రెండేళ్లలో ఆసుపత్రుల్లో ఓపి, ఐపి సేవలు గణనీయంగా పెరిగాయన్నారు. ఈ చెస్ట్ ఆసుపత్రి లో 2023 లో 35,000గా ఉన్న ఓపి సేవలు 2025 నాటికి 45,000కు చేరుకున్నాయని, మేజర్ సర్జరీల సంఖ్య 359 నుండి 649 కి పెరగడం డాక్టర్ లు, సిబ్బంది అంకితభావానికి నిదర్శనం అని అన్నారు. దేశం లోనే మొట్ట మొదటి సారిగా రాష్ట్ర వ్యాప్తంగా ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలను నిర్వహిస్తున్నామని,

కర్నూలు, విశాఖపట్నం, కడప, గుంటూరులలో అత్యాధునిక క్యాన్సర్ సెంటర్లను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. వచ్చే ఆర్థిక సంవత్సరం నాటికి కాకినాడ, అనంతపురంలో కూడా కాంప్రహెన్సివ్ క్యాన్సర్ సెంటర్లను పూర్తి చేసి క్యాన్సర్ రహిత ఆంధ్రప్రదేశ్ దిశగా కృషి చేస్థామన్నారు. ఆరోగ్యశ్రీ (ఎన్టీఆర్ వైద్య సేవ) కింద నిధులను భారీగా పెంచడం జరిగిందని, గతంలో 6 లక్షల రూపాయలుగా ఉన్న చెల్లింపులు ఇప్పుడు 3 కోట్ల 76 లక్షలకు పెరిగాయన్నారు. దీనిని బట్టి ప్రభుత్వ ఆసుపత్రుల పై, డాక్టర్ల పై ప్రజల లో నమ్మకం పెరిగిందన్నారు. రాష్ట్రంలో ప్రతి మూడు రోజులకు ఒక కొత్త డయాలసిస్ మిషన్ అందుబాటు లోకి వచ్చేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ?డయాలసిస్ మిషన్ల సంఖ్యను 550 నుండి 725 కు పెంచి కిడ్నీ బాధితులకు భరోసా కల్పిస్తున్నామన్నారు.

త్వరలోనే ప్రతి కుటుంబానికి 25 లక్షల రూపాయల వరకు ఉచిత వైద్య సదుపాయం కల్పించేలా 'యూనివర్సల్ హెల్త్ స్కీమ్'ను అమలు చేయబోతున్నా మని, ఇంతటి భారీ స్థాయిలో ఉచిత వైద్యం అందిస్తున్న ఏకైక రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ మాత్రమేనని మంత్రి స్పష్టం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అభిషిక్త్ కిషోర్ మాట్లాడుతూ కార్పొరేట్ ఆసుపత్రులకు ఏమాత్రం తీసిపోకుండా ప్రభుత్వ ఆసుపత్రుల్లో కూడా అత్యాధునిక సాంకేతికత అందుబాటు లోకి రావడం సంతోషకరమని పేర్కొన్నారు. ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించడంలో ఇది కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు. ఈ పరికరాన్ని సమకూర్చిన ఆసుపత్రి యాజమాన్యానికి అభినందనలు తెలిపారు. అలాగే ఈ కార్యక్రమానికి సహకరించిన రాష్ట్ర ప్రభుత్వం, జిల్లా పరిపాలనకు కృతజ్ఞతలు తెలియజేశారు.

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం దేశంలో అన్ని రంగాల్లో ముందంజలో ఉండాలని, ముఖ్యంగా ఆరోగ్య రంగంలో విశాఖపట్నం ఆదర్శంగా నిలవాలని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కొత్త పరికరం ద్వారా పల్మనరీ మెడిసిన్ విభాగంలో విశాఖ మరో మైలురాయిని సాధించిందన్నారు. ఈ సదుపాయాన్ని సమర్థవంతంగా వినియోగించి, అధిక సంఖ్యలో పరీక్షలు, చికిత్సలు నిర్వహించి, ఉత్తమ పద్ధతులను రాష్ట్రవ్యాప్తంగా విస్తరించాల్సిన అవసరం ఉందన్నారు.

అదేవిధంగా, సిఎస్ఆర్ ద్వారా మరిన్ని వనరులను సమీకరించి ఆసుపత్రుల్లో అవసర మైన సదుపాయాలను కల్పించేందుకు జిల్లా పరిపాలన కృషి చేస్తుందని తెలిపారు. ఇందుకోసం వైద్యులు, సంబంధిత సంస్థలు తమ అవసరాల జాబితాను సిద్ధం చేయాలని సూచించారు. దేశీయ, అంతర్జాతీయ సంస్థలతో భాగస్వామ్యాల ద్వారా విశాఖపట్నాన్ని గ్లోబల్ నగరంగా మరింత అభివృద్ధి చేసేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్టీఆర్ వైద్య సేవ చైర్మన్ సీతంరాజు సుధాకర్, రవి కుమార్, డా. పుల్లారావు, చెస్ట్ హాస్పిటల్ సూపరింటెండ్ సునీల్ కుమార్, ఆంధ్ర మెడికల్ కాలేజ్ ప్రిన్సిపాల్ డాక్టర్ సంధ్యారాణి, కె.జి.హెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ వాణి, డిఎంహెచ్ఓ డా.జగదీశ్వర రావు, డా.రమేష్, ఇతర వైద్య నిపుణులు, సిబ్బంది పాల్గొన్నారు.

# పేద, మధ్య తరగతి ప్రజలకు సరస మైన ధరలకు అందుబాటులో వైద్య పరీక్షలు.

- గెయిల్ సిఎస్ఆర్ తో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీలో అత్యాధునిక వైద్య పరికరాల ఏర్పాటు.
- వైద్య పరికరాలను ప్రారంభించిన వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్.

**విశాఖ పట్నం, పెన్ సత్తా, ఏప్రిల్ 12:**పేద మధ్య తరగతి ప్రజలకు సరస మైన ధరలకు ఆధునిక వైద్య పరీక్షలు నిర్వహించడం కోసం గెయిల్ సంస్థ కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ చొరవతో నగరం లోని ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీలో ఆధునిక వైద్య పరికరాలు నెలకొల్పడం హర్షణీయమని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ హర్షం వ్యక్తం చేశారు. ఆదివారం ఆయన నగరం లోని జిల్లా పరిషత్ జంక్షన్ వద్ద గల ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీలో గెయిల్ ఏర్పాటు చేసిన ఆధునిక వైద్య పరికరాలను ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రక్తం అవసరమయ్యే రోగులకు, తలసేమియా పిల్లలకు విరివిగా రక్తం సరఫరా చేస్తున్న ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఇప్పుడు పేద మధ్య తరగతి ప్రజలకు సరస మైన ధరలకు ఆధునిక వైద్య పరీక్షలు అందుబాటు లోకి తేవడం గొప్ప విషయమన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ రాష్ట్ర చైర్మన్ వై డి రామారావు మాట్లాడుతూ తాము ఇప్పుడు నెలకొల్పిన ఈ ఆధునిక వైద్య పరికరాల ద్వారా థైరాయిడ్ పరీక్షలు, సంతానోత్పత్తి పరీక్షలు, క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు, హెపటైటిస్ వంటి అంటువ్యాధుల పరీక్షలు, కార్డియాక్ పరీక్షలు, ఇసిజి, ట్రెడ్ మిల్ పరీక్షలు, లివర్ ఫంక్షన్ టెస్టులు, మూత్ర పిండాల పరీక్షలు, సుగర్ టెస్టులు, అల్ట్రా సౌండ్ పరీక్షలు సరస మైన ధరలకు అత్యంత ఖచ్చితంగా నిర్వహిస్తా మన్నారు. ఈ కార్యక్రమంలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ విశాఖ జిల్లా చైర్మన్ సి బాల సతీష్, వైస్ చైర్మన్ మురళి కృష్ణ పట్నాయక్, ట్రెజరర్ గుడివాడ ప్రసాద రావు, స్వచ్ఛంధ సంస్థల ప్రతినిధులు నరవ ప్రకాశ రావు, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.






# మహిళా సాధికారత మాటల్లో కాదు చేతల్లో చూపించేది ఎన్ డి ఏ కూటమి




**విశాఖపట్నం, పెన్ సత్తా, ఏప్రిల్ 12:**భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో బిజెపి జిల్లా అధ్యక్షులు ఏమ్ ఏమ్ ఎన్ పరుశురామ రాజు అధ్యక్షతన నిర్వహించిన పత్రికా సమావేశంలో రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి వై సత్య కుమార్ యాదవ్ పాల్గొన్నారు. ఆదివారం ఈ సమావేశంలో మంత్రి మాట్లాడుతూ నారి శక్తి వందనం అధినియం పేరిట మహిళలకు చట్ట సభ లో ప్రాధాన్యత ఇచ్చే బిల్ ప్రవేశ పెడతాం అని తెలిపారు. ఈ నెల 17 , 18 తేదీల్లో పార్లమెంట్ లో చర్చ జరుపుతారు. దేశంలో ఏబై శాతం మహిళలు ఉన్నా, కేవలం 13 శాతం మాత్రమే చట్ట సభల్లో ప్రాధాన్యత ఇస్తున్నాము. స్థానిక సంస్థల్లో 33 శాతం అవకాశం ఇస్తే రుజువు చేశారు.

జనధన్ అకౌంట్లు అందిస్తే ఆర్థిక పరిపుష్టి చూపించారు. స్టాండ్ అప్ ఇండియా , స్టార్ట్ అప్ ఇండియా లో లక్ష కు పైగా అకౌంట్లు మహిళలు సాధించారు.

మహిళా సాధికారత అంటే మాటల్లోనే కాదు చేతల్లో చూపించాలని ఎన్ డి ఏ కూటమి అనుకుంటోందన్నారు. మహిళా రిజర్వేషన్ బిల్లు పార్లమెంట్ విజయవంతం అవ్వాలని కోరుకుంటున్నాను అన్నారు. దానిని వచ్చే ఎన్నికల నుంచే అమలు జరపాలని ముందుకు సాగుతాం. నేడు రాష్టంలో ప్రజలతో తిరస్కరించిన వ్యక్తులు మాట్లాడుతున్నారు. కేంద్రంలో వంద సీట్లు దాటలేని కాంగ్రెస్ మాట్లాడటం దారుణం. ఇక రాష్ట్రంలో గూగుల్, ఆర్సీలార్ మిట్టల్ తెచ్చింది తామే అని వైసీపీ నేతలు చేప్తున్నారు.

భోగాపురాన్ని ఐదేళ్లు వదిలేసి రోడ్లు కూడా వెయ్యలేదు, వైసిపి నాయకులు
ఇప్పుడు భోగాపురం మాదే అంటున్నారు. వెస్ట్ బెంగాల్ లో మమతాను ఇంటికి పంపుతాం.
తమిళనాడులో స్టాలిన్ పాలనలో శాంతి, భద్రత బాగోలేదు, డి ఎం కె నేతలను హత్య చేశారు. కుటుంబ పాలన తో దోచుకున్నారు, కనుక తమిళనాడు లో పాలనమారుతుంది. వెస్ట్ బెంగాల్ ఖరగ్ పూర్ లో పవన్ కళ్యాణ్ ప్రచారం కోసం రావాలని డిమాండ్ ఉంది. ఎన్నికలు జరుగుచున్న ప్రాంతాల్లో
తెలుగు వారు ఉన్న చోట
కూటమి అగ్ర నాయకులు
ప్రచారం చేస్తారు అని తెలిపారు.
ఈ కార్యక్రమంలో బిజెపి శాసనసభ పక్ష నేత పి విష్ణుకుమార్ రాజు, టిడిపి జిల్లా అధ్యక్షులు సిహెచ్ పట్టాభి, బిజెపి రాష్ట్ర కార్యదర్శి యు సుజాత రాజ్, బిజెపి మహిళ అధ్యక్షురాలు ఎన్ జ్యోతి, టిడిపి మహిళా అధ్యక్షురాలు అనంతలక్ష్మి పాల్గొన్నారు

# ఎట్టకేలకు యార్లగడ్డ విదేశీయానానికి షరతులతో కోర్టు అనుమతి.

అమెరికా పర్యటన పూర్తి వివరాలు ఇవ్వాలి కోర్ట్.



**గన్నవరం, పెన్ సత్తా, ఏప్రిల్ 12:** గత ప్రభుత్వ హయాంలో పెట్టిన అక్రమ కేసుల బాధలు టిడిపి ప్రజా ప్రతినిధులకు, కార్యకర్తలకు తప్పడం లేదు. ఈ అక్రమ కేసులు ప్రభుత్వ విప్, గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు అమెరికా పర్యటనకు అడ్డంకిగా నిలిచాయి. అమెరికా లోని తన వ్యాపార కార్యకలాపాలను ప్రత్యక్ష పర్యవేక్షణకు గాను అమెరికా వెళ్లేందుకు గత రెండు సంవత్సరాలుగా యార్లగడ్డ చేస్తున్న ప్రయత్నాలకు అక్రమ కేసుల కారణంగా కోర్టులు అనుమతులు ఇవ్వలేదు. తాజాగా మచిలీపట్నం ఎస్సీ, ఎస్టీ జిల్లా కోర్టు పలు షరతులతో యార్లగడ్డ అమెరికా పర్యటనకు అనుమతులు మంజూరు చేసింది. నలుగురు వ్యక్తులు జామిను ఇవ్వటంతో పాటు, అమెరికా వెళ్ళిన తర్వాత ఏక్షణం ఎక్కడ ఉండేది, వంటి అన్ని అంశాలతో పర్యటన పూర్తి వివరాలను అమెరికా వెళ్లక ముందే కోర్టుకు లిఖిత పూర్వకంగా తెలియజేయాలని ఆదేశించింది. ఇక్కడ నుంచి బయలుదేరిన తర్వాత సెల్ ఫోన్ ఎప్పుడు ఆన్ లోనే ఉండాలని, 15.7.2026 వ తేదీ లోపు ఎట్టిపరిస్థితుల్లోను తిరిగి భారత్ కు వచ్చేయాలని, ఎట్టి పరిస్థితుల్లోనూ కోర్టు ఇచ్చిన అనుమతులను పొడిగింపు కోరరాదని, అనుమతు లోని షరతులను ఉల్లంఘించ కూడదని ఆదేశిస్తూ విదేశీయనానికి అనుమతులు ఇచ్చింది. మన దేశానికి వచ్చిన తర్వాత వారం రోజుల్లోపు కోర్టు ముందు హాజరు కావాలని ఆదేశిస్తూ అమెరికా పర్యటనకు కోర్టు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. విజయవాడ కోర్టు స్వల్ప షరతులతో యార్లగడ్డ విదేశీయానానికి అనుమతులు ఇవ్వగా బందరు కోర్టు మరిన్ని షరతులు విధించడం గమనార్హం. విదేశీ పర్యటన కు కోర్టుల నుంచి అనుమతులు రావడంతో ఈనెల చివరి వారం అమెరికా వెళ్ళేందుకు ఎమ్మెల్యే వెంకట్రావ్ సన్నాహాలు చేసుకుంటున్నారు.

# రైతన్నల శ్రేయస్సే కూటమి ప్రభుత్వ లక్ష్యం.

- రాజముద్రతో పట్టాదారు పాసుపుస్తకాల పంపిణీ.
- కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానంద రావు.




**కొత్తపేట, పెన్ సత్తా, ఏప్రిల్ 12:**మీ భూమి మీకే సొంతం, ఆ భూమిపై మరెవ్వరికీ హక్కు లేదు అని చాటడానికి రాజముద్రతో పట్టాదారు పాస్ పుస్తకాలను అందిస్తున్నామని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు వ్యాఖ్యానించారు. ఆత్రేయపురం మండలం మెర్లపాలెంలో ఆదివారం జరిగిన పాస్ పుస్తకాలు పంపిణీ కార్యక్రమంలో ఆయన ఆర్డీవో మమ్మీ, అనపర్తి నియోజకవర్గ తెదేపా పరిశీలకులు ఆకుల రామకృష్ణ, వాడపల్లి దేవస్థానం చైర్మన్ ముదునూరి వెంకటరాజు తదితరులతో కలిసి పాల్గొన్నారు. రైతన్నలకు పాస్ పుస్తకాలను అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ఉన్న అన్నదాతల సంక్షేమం కోసం కూటమి ప్రభుత్వం విశేషంగా కృషి చేస్తుందన్నారు. అందుకే జగన్ మోహన రెడ్డి తీసుకువచ్చిన భూ భక్షక చట్ట మైన ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ తాము అధికారం లోకి వచ్చిన వెంటనే రూపుమాపామన్నారు. వైసీపీ ప్రభుత్వ హయంలో అన్నదాతల భూములకు రక్షణ లేకుండా పోయిందన్నారు. రీ సర్వే పేరుతో అవకతవకలు జరిగాయని, ఇప్పటికీ ఆ తప్పులు సరిదిద్దడానికి నానా అవస్థలు అధికారులు పడుతున్నారన్నారు. సరిహద్దు రాళ్ల పై, పట్టాదారు పాస్ పుస్తకాల పై జగన్ తన బొమ్మలు వేసుకుని రైతన్నలకు తీవ్ర అన్యాయం చేశాడన్నారు. అప్పట్లో ధాన్యం కొనుగోళ్లు నగదు ఎప్పుడు జమవుతుందో తెలిసేది కాదన్నారు. ఇప్పుడు ధాన్యం కొనుగోలు చేసిన కొన్ని గంటల్లోనే రైతుల ఖాతాలో నగదు జమవుతుందన్నారు. అప్పట్లో గవర్నమెంట్ ఆఫీసులకు సైతం వైసీపీ రంగులు వేసుకున్నారన్నారు. జగన్ అధికారం లోకి వస్తే ఎవ్వరి భూమికి రక్షణ ఉండదన్న సంగతి గుర్తించే ప్రజలు గత ఎన్నికల్లో ఆ పార్టీని చిత్తు చిత్తుగా ఓడించి 11 సీట్లకే పరిమితం చేశారన్నారు. మరో రెండు తరాలు గడిచినా జగన్ చేసిన తప్పులు ప్రజలు మర్చిపోరన్నారు. కూటమి ప్రభుత్వం హయాంలో నూతనంగా పట్టాదారు పాస్ పుస్తకాలు ప్రభుత్వ రాజముద్రతో పంపిణీ చేస్తున్నామన్నారు. పట్టాదారు పాసు పుస్తకం పై ఉన్న క్యూఆర్ కోడ్ స్కాన్ చేస్తే మన భూమి ఎక్కడ ఉందో తెలుస్తుందని, రైతుల వివరాలన్నీ వస్తాయన్నారు. తప్పులు పొరపాట్లు లేకుండా పట్టాదారు పాస్ పుస్తకాలు అందిస్తున్నామన్నారు. రైతుల పట్ల ప్రభుత్వానికి ఉన్న నిబద్ధతకు ఇదే నిదర్శనమన్నారు.

# కైట్స్ జూనియర్ కాలేజ్‌లో ఘనంగా ఫేర్‌వెల్ డే వేడుకలు



**అచ్చుతాపురం, పెన్ సత్తా, ఏప్రిల్ 12**: మండల కేంద్రం లోని కైట్స్ జూనియర్ కాలేజ్‌లో ఇంటర్మీడియట్ పూర్తి చేసుకుంటున్న విద్యార్థుల కోసం ఫేర్‌వెల్ డే వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం కాలేజ్ ప్రాంగణంలో ఆనందోత్సాహాలతో సాగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిదిగా పాల్గొన్న లాలం కోడూరు గవర్నమెంట్ జూనియర్ కాలేజ్ ప్రిన్సిపాల్ స్వామి నాయుడు మాట్లాడుతూ గూగుల్ డేటా సెంటర్, స్టీల్ ప్లాంట్ వంటి ప్రముఖ కంపెనీలు మన దగ్గర లో వస్తున్నాయి అని బాగా చదువు కొంటే వాటిలో ఉద్యోగాలు పొందవచ్చు అని తెలియజేసారు. కాలేజ్ యాజమాన్యం, అధ్యాపకులు, విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియజేశారు. భవిష్యత్తులో ఉన్నత స్థానాలకు ఎదగాలని, జీవితంలో విజయం సాధించాలని ఆశీర్వదించారు.

విద్యార్థులు తమ కాలేజ్ జీవితం లోని మధుర మైన అనుభవాలను గుర్తు చేసుకుంటూ భావోద్వేగానికి గురయ్యారు. స్నేహితులతో గడిపిన క్షణాలను స్మరించుకుంటూ ఆనందభాష్పాలు పెట్టుకున్నారు.

ఈ సందర్భంగా విద్యార్థులు నృత్యాలు, పాటలు, వినోదాత్మక కార్యక్రమాలు ప్రదర్శించి అందరినీ అలరించారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు మరియు ప్రశంసాపత్రాలు అందజేశారు.

కార్యక్రమంలో కాలేజ్ కరెస్పాండెంట్ రెడ్డి చిరంజీవి, డైరెక్టర్స్ రెడ్డి గణేష్, విల్లూరి ప్రసాద్, అడిగర్ల శంకర రావు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని వేడుకను విజయవంతం చేశారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన ఝాన్సి రాజేందర్ రెడ్డి



**పెన్ సత్తా, ఏప్రిల్ 12:** పెద్దవంగర అవతాపురం గ్రామంలో గాదరాజ సత్తయ్య మల్లమ్మ గార్ల కుమార్తె రమ్య- రాజు గార్ల వివాహంలో అవుతాపురం వధువు సగృహం నందు పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించిన ఝాన్సి రాజేందర్ రెడ్డి హాజరయ్యారు..

ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు ముధసాని సురేష్ మహబూబాబాద్ జిల్లా ఎగ్జిక్యూటివ్ నెంబర సంకపల్లి రవీందర్ రెడ్డి గారు మండల ఇన్చార్జి విజయపాల్ రెడ్డి గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బొమ్మరబోయిన రవి మరియు మూడవ వార్డ్ మెంబర్ బొమ్మల పైన రవలి రవి మహిళా అధ్యక్షురాలు బొమ్మరబోయిన రేణుక ఉప సర్పంచ్ గద్దల పరమేశ్వర్ మండల ఎస్సీ సెల్ ప్రెసిడెంట్ పెద్ద స్వామి ఫైన్ మాన్ కమిటీ సభ్యులు గద్దల అశోక్ మరియు చలి దండి వీరేష్ గ్రామ ఎస్సీ సెల్ అధ్యక్షులు గద్దల సుధాకర్ ఆరవ వార్డ్ మెంబర్ కోట రవి మరియు వేముల వెంకటాద్రి మరియు తదితరులు పాల్గొన్నారు

ఈ సందర్భంగా ఆయా కుటుంబాల ఆనందంలో భాగస్వామ్యమయ్యారు. శుభకార్యాలలో పాల్గొని నూతన దంపతులు మరియు కుటుంబ సభ్యులను ఆశీర్వదించి, వారి భవిష్యత్తు సుఖశాంతులతో నిండాలని ఆకాంక్షించారు

# పింక్ డైరీ ఆషామాషీ కాదు: నిరంజన్ రెడ్డి పిలుపు



**పెన్ సత్తా, ఏప్రిల్ 12:** పింక్ డైరీని తేలికగా తీసుకోకూడదని, పితృదేవతలను తలుచుకుంటూ పరిపరి దండాలు పెట్టుకోవాలని మాజీ మంత్రి బీఆర్ఎస్ నాయకుడు నిరంజన్ రెడ్డి పేర్కొన్నారు. కష్టకాలంలో అండగా నిలిచిన కార్యకర్తలను ఎప్పటికీ కాపాడుకుంటామని, ఆఖరి పోరాటానికి తోడుగా నిలిచిన నాయకులు, కార్యకర్తలను గుండెల్లో పెట్టుకొని ముందుకు సాగుతామని తెలిపారు.

"నిరంజన్ రెడ్డి 2.0 చూపిస్తాం... అవసరమైతే వేటాడుతాం, వెంటపడుతాం" అని ఆయన హెచ్చరించారు. ఉద్యమ నాయకుడిగా నిరంజన్ రెడ్డి ఉగ్రరూపంతో పాటు అభివృద్ధికి ఊతమిస్తారని అన్నారు.

మన కోసం మాత్రమే కాదు, భవిష్యత్తు తరాల కోసం కూడా మరోసారి నిరంజన్ రెడ్డికి అండగా నిలవాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు.


# ఆలయాల్లో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి ఆనం, ఎమ్మెల్యే బండారు.



- వాడపల్లిలో రూ.12 కోట్లతో శ్రీనివాసం 54 రూమ్స్, 2 డార్మెటరీలకు శంకుస్థాపన.
- మందపల్లిలో రూ.4.2 కోట్లతో తైలాభిషేకం మండపం, అన్నదాన భవన కేంద్రం లకు శంకుస్థాపన.



**వాడపల్లి, పెన్ సత్తా, ఏప్రిల్ 12:**
కూటమి ప్రభుత్వ హయంలో కోనసీమ తిరుమల వాడపల్లి అభివృద్ధి శరవేగంగా సాగుతుందని రాష్ట్ర దేవాదాయ, ధర్మాదాయ శాఖా మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి, కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు వ్యాఖ్యానించారు. ఆదివారం వాడపల్లి, మందపల్లి క్షేత్రాల్లో రూ.16.2 కోట్లతో చేపట్టిన అభివృద్ధి పనులకు మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి, ఎమ్మెల్యే బండారు సత్యానందరావుతో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ పేరాబత్తుల రాజశేఖర్, కొత్తపేట జనసేన ఇన్చార్జ్ బండారు శ్రీనివాస్, అనపర్తి తెదేపా నియోజకవర్గ పరిశీలకులు ఆకుల రామకృష్ణ, దేవాదాయ శాఖ కమిషనర్,కె వి సత్యనారాయణ రెడ్డి, పాలూరి సత్యానందం,చిలువూరి సతీష్ రాజు, కుసంపూడి రామకృష్ణరాజు మొదలైనవారు పాల్గొన్నారు. ముందుగా మంత్రి ఆనం, ఎమ్మెల్యే బండారు, నాయకులు వేంకటేశ్వర స్వామి ఆలయానికి చేరుకున్నారు. ఆలయ చైర్మన్ ముదునూరి వెంకటరాజు, డిప్యూటీ కమిషనర్ నల్లం సూర్యచక్రధర్ రావు, ఆలయ పాలకమండలి, అధికారులు ఆలయ మర్యాదలతో వారికి సాదర స్వాగతం పలికారు. అనంతరం మంత్రి ఆనం, ఎమ్మెల్యే బండారు, నాయకులు వేంకటేశ్వరస్వామి ని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు వారికి వేదాశీర్వచనం చేసి, తీర్థప్రసాదాలు అందజేశారు. అనంతరం వాడపల్లిలో రూ.12 కోట్లతో చేపట్టిన శ్రీనివాసం 54 రూమ్స్, 2 డార్మెటరీల నిర్మాణానికి మంత్రి ఆనం శంకుస్థాపన చేశారు. తదుపరి మందపల్లి చేరుకుని మందేశ్వర స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. మందపల్లిలో రూ. 3 కోట్లతో చేపట్టిన తైలాభిషేక మండపం, రూ.1.2కోట్లతో చేపట్టిన నిత్యాన్నదాన భవనాలకు శంకుస్థాపన చేశారు. వచ్చే 2027 గోదావరి పుష్కరాలకు ఆయా పనులను పూర్తి చేసి భక్తులకు అందుబాటు లోకి తెస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# ప్రతి ఇంటికి ఉచిత విద్యుత్ అందించడమే సూర్యఘర్ లక్ష్యం ప్రత్తిపాటి



- కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల సంయుక్త సహకారంతోనే ప్రజలకు ఉచిత విద్యుత్.
- తమకోసం పనిచేసే ప్రభుత్వం నాయకుల కష్టాన్ని ప్రజలు గుర్తించాలి.
- రాష్ట్రం కోసం చంద్రబాబు విధ్వంసకర రాజకీయ దుష్టశక్తులతో పోరాడుతున్నారు.
- పీఎం సూర్య ఘర్ అవగాహనా సదస్సులో మాజీమంత్రి.

**పెన్ సత్తా, ఏప్రిల్ 12:** రాష్ట్ర ప్రజల సంతోషం, సంక్షేమంతో పాటు, రాష్ట్ర అభివృద్ధి కోసం ముఖ్యమంత్రి చంద్రబాబు విధ్వంసకర రాజకీయ దుష్ట శక్తులతో పోరాడుతున్నారనే వాస్తవాన్ని ప్రజలు గ్రహించాలని మాజీ మంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు సూచించారు. ప్రజల కోసం రాష్ట్రం కోసం పనిచేసే ప్రభుత్వాన్ని, నాయకుల కష్టాన్ని ప్రజలు గుర్తించాలని, అప్పుడే అవకాశవాద నాయకుల రాజకీయ దుకాణాలు మూతపడతాయని ప్రత్తిపాటి స్పష్టం చేశారు. పీఎం సూర్యఘర్ పథకం అవగాహనా కార్యక్రమంలో భాగంగా చిలకలూరిపేట మండలం దండమూడిలో పర్యటించిన ఆయన, గ్రామస్తులు తమ ఇళ్ల పై ఏర్పాటు చేసుకున్న సోలార్ ప్యానెల్స్ ప్రారంభించి, అనంతరం గ్రామంలో 7 లక్షల రూపాయల నిధులతో ఏర్పాటు చేసిన మంచినీటి సుజల స్రవంతిని ప్రారంభించి, లబ్ధిదారులతో మాట్లాడారు. సూర్య ఘర్ పథకం ప్రయోజనాలను వారికి వివరించిన అనంతరం, గ్రామంలో ఏర్పాటు చేసిన సభలో ప్రత్తిపాటి మాట్లాడారు. ప్రతి కుటుంబానికి 300 యూనిట్ల ఉచిత విద్యుత్ అందించడమే సూర్య ఘర్ ఉద్దేశం. దళిత, బలహీన వర్గాలతో పాటు, అర్హులైన ఇతర వర్గాల పేదలకు ఉచిత విద్యుత్ అందించాలి. వారిని సౌర విద్యుత్ వినియోగం వైపు మళ్లించాలన్న సదుద్దేశంతోనే ప్రధాని మోదీ సూర్యఘర్ పథకానికి శ్రీకారం చుట్టారని ప్రత్తిపాటి వివరించారు. ఇళ్ల పైకప్పుల పై సోలార్ ప్యానెల్స్ ఏర్పాటు చేసుకోవడం ద్వారా ప్రతినెలా తమ పై పడే విద్యుత్ బిల్లుల భారం నుంచి ప్రజలు ఉపశమనం పొందవచ్చున్నారు. ప్రతినెలా ప్రతి కుటుంబానికి 300 యూనిట్ల ఉచిత విద్యుత్ అందించి కోటి కుటుంబాల్లో సౌర కాంతులు నింపాలన్న గొప్ప లక్ష్యంతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఈ పథకానికి శ్రీకారం చుట్టాయని ప్రత్తిపాటి తెలియచేశారు. రాయితీతో కూడిన విద్యుత్ ప్రయోజనాలు అందించే పథకాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ సమన్వయకర్త నెల్లూరి సదాశివ రావు, మార్కెట్ యార్డ్ చైర్మన్ షేక్ కరిముల్లా, మండల అధ్యక్షులు జవ్వాజి మధన్ మోహన్, మున్సిపల్ మాజీ చైర్మన్ షేక్ రఫాని, సొసైటీ చైర్మన్ కోడె హనుమంత రావు, మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ పిల్లి కోటేశ్వర రావు, జాకోబు రాజు, గ్రామ నాయకులు కనపర్తి సుబ్బారావు, గుజ్జనగుడి కృష్ణ, ప్రవీణ్, కరెంట్ డిఇ ఏడుకొండలు, ఏడిఈ అశోక్, గ్రామ నాయకులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# చిన్నారి రుద్రకు సహాయం కోసం ఓనుస్ ఫౌండేషన్ ముందడుగు.



**పరవాడ, పెన్ సత్తా, ఏప్రిల్ 12**: మండలం లోని వెన్నెలపాలెం గ్రామానికి చెందిన 8 నెలల చిన్నారి రుద్ర తీవ్రమైన రక్త సంబంధిత వ్యాధితో బాధపడుతూ ప్రస్తుతం చికిత్స పొందుతున్నాడు. వైద్యులు అతనికి అత్యవసరంగా బోన్ మారో ట్రాన్స్ ప్లాన్ట్ చేయాలని సూచించారు. ఈ చికిత్సకు భారీగా ఖర్చు అవసరమవడంతో, చిన్నారి కుటుంబం తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటోంది. ఈ నేపథ్యంలో ఓనుస్ ఫౌండేషన్ తరఫున ముందుకు వచ్చి సహాయం సేకరణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. సమాజం లోని మంచి మనసులు కలిగిన వారు పెద్ద ఎత్తున స్పందిస్తూ తమ వంతు సహాయం అందిస్తున్నారు. చాలా మంది వ్యక్తులు స్వయంగా ముందుండి బాధ్యత తీసుకుని డొనేషన్స్ సేకరిస్తూ ఈ చిన్నారి ప్రాణాలను కాపాడే ప్రయత్నంలో భాగస్వాములవుతున్నారు.

ఈ కార్యక్రమం ద్వారా సమాజంలో సేవాభావం ఇంకా బలపడుతుందని సభ్యులు పేర్కొన్నారు. ఈ క్రమంలో ఓనుస్ ఫౌండేషన్ తరఫున 2,00,216/- (రెండు లక్షల రెండు వందల పదహారు రూపాయలు) విలువైన చెక్కును చిన్నారి కుటుంబానికి అందజేశారు. ఈ సహాయం ప్రజల నమ్మకం, సహకారానికి నిదర్శనం అని సభ్యులు తెలిపారు. ఫౌండేషన్ అధ్యక్షులు మజ్జి హరి, ఉపాధ్యక్షులు రాజు, టీమ్ సభ్యులు లావణ్య, పృథ్వీ, దేవి, భాను తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా అధ్యక్షులు మజ్జి హరి మాట్లాడుతూ ఆ దేవుడి ఆశీస్సులతో చికిత్స విజయవంతంగా పూర్తి అయి చిన్నారి రుద్ర త్వరగా కోలుకోవాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాము అని తెలిపారు.

## మాజీ శాసన మండల సభ్యులు సామినేని విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమంలో మండల పీ ఆర్ టి యు నాయకులు.



**ఖమ్మంపెన్ సత్తా, ఏప్రిల్ 12:.** ఖమ్మం పి ఆర్ టి యు ఆఫీస్ నందు మాజీ శాసన సభ్యుల మండలి నాయకులు సామినేని హిమంతరావు విగ్ర ఆవిష్కరణ కార్యక్రమంలో..పి ఆర్ టి యు నాయకులు,పాలుగోన్నారు.
ఈ కార్యక్రమం లో డి సీ సీ బి కార్యదర్శి కనపర్తి వెంకటేశ్వరరావు, రాష్ట్ర పంచాయతీరాజ్ పెన్షర్స్ అసోసియేషన్ రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ మెంబర్ అంబటి శాంతయ్య,వ్యాయామ ఉపాధ్యాయులు మంద ప్రసాద్, పినపాక హై స్కూల్ మ్యాథ్స్ టీచర్ గురవయ్య,
నాయకులు విజయ భాస్కర్, సిరిపోరపు రమణ, షేక్ రామ్మూర్తి తదితరులు పాల్గొన్నారు.

## లచగూడెం కేజీబీవీ పాఠశాలలో ఇంటర్ విద్యార్థుల 100 శాతం ఫలితాలు...

- **కేజీబీవీ పాఠశాల విద్యార్థులు ని మరియు సిబ్బందిని అభినందించిన జిల్లా అధికారులు మరియు మండల అధికారులు.**

**చింతకాని పెన్ సత్తా, ఏప్రిల్ 12: ప్రతినిధి** :తెలంగాణ ప్రభుత్వం ప్రకటించిన ఇంటర్మీడియట్ ప్రథమ ,ద్వితీయ సంవత్సర పరీక్ష ఫలితాల్లో భాగంగా చింతకాని మండలం లచ్చగూడెం కేజీబీవీ పాఠశాలలో ఇంటర్ విద్యార్థులు 100 శాతం ఫలితాలు సాధించారు. రెండవ సంవత్సరం చదువుతున్న లిబట్టా హారిక 992/1000 మార్కులతో రాష్ట్ర స్థాయి కేజీబీవీల లో ప్రథమ స్థానం సాధించారు. మరియు ఆర్ నాగ కోటేశ్వరి 990/1000 మార్కులతో రెండవ స్థానం కూడా చింతకాని కేజీబీవీ సాధించింది.
అదేవిధంగా ప్రథమ సంవత్సరంలో బైపీసీ విభాగంలో 431/440 మార్కులతో బి అనుష్క, డి. రుచిత మరియు ఎంపీసీ విభాగంలో ఎన్. నందిని465/470 కేజీబీవీ లల్లో రాష్ట్రస్థాయి ప్రథమ స్థానం సాధించారు . వీరిని
ఖమ్మం జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మరియు ఏసీఎల్ బి శ్రీజ జిల్లా విద్యాశాఖ అధికారి చైతన్య జైని , జి సి డి ఓ ఈ సి సి ఓ రూబీ పంకజం ఎమ్మార్వో బాబ్జి ప్రసాద్ మరియు ఎంపీడీవో సిహెచ్ శ్రీనివాసరావు మండల విద్యాశాఖ అధికారి సలాది రామారావు అందరూ చింతకాని మండల కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్ కాంత కుమారి మరియు కేజీబీవీ సిబ్బంది ని అభినందించారు మండల విద్యాశాఖ చింతకాని

## చింతల సీతారాములకి సిపిఐఎం నివాళి.



**చింతకాని పెన్ సత్తా, ఏప్రిల్ 12: ప్రతినిధి.**మండల పరిధిలోని పాతర్లపాడు గ్రామానికి చెందిన 7 వార్డు సభ్యులు చింతల సీతారాములు ఆదివారం అనారోగ్యంతో ఆకస్మికంగా మృతి చెందాడు వారి పార్ద దేహానికి సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు బుగ్గ వీటి సరళ , బండి రమేష్ పూలమాలవేసి పార్టీ జెండా కప్పి నివాళులు అర్పించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీతారాములు పార్టీ కోసం ఎంతో కృషి చేశారని పార్టీ పట్ల విధేయుడుగా ఉండేవాడని పార్టీ కార్యక్రమాలలో ముందుండి నడిపే వడని అన్నారు ఈరోజు ఆయన మన మధ్య లేకపోవడం ఎంతో బాధాకరమని కొని ఆడారు వారి కుటుంబానికి పార్టీ ఎల్లప్పుడు అండగా ఉంటుందని తెలిపారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ సభ్యురాలు బండి పద్మ పార్టీ మధిర డివిజన్ కార్యదర్శి మడుపల్లి గోపాలరావు చింతల చెరువు కోటేశ్వరరావు కుంద్రు జానకి రామయ్య కొత్తపల్లి వెంకటేశ్వర్లు సర్పంచ్ ఓబీనబోయిన లక్ష్మి అచ్చయ్య మండల పార్టీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

## ఇంటర్ ఫలితాలలో...బట్ట హారిక ప్రతిభ 992/1000 బైపీసీలో..



**చింతకాని పెన్ సత్తా, ఏప్రిల్ 12: ప్రతినిధి** :మండల పరిధిలోని జగన్నాధపురం గ్రామానికి చెందిన బట్ట హారిక ఐ/శీ బట్ట (వెంకయ్య – లేటు) తల్లి మమత ముగ్గురు ఆడపిల్లలను కష్టపడుతూ చదివిస్తూ..మొదటి కుమార్తె ఇంటర్మీడియట్ ఫలితాలలో.. బైపీసీ లో 1000 మార్కులకు 992 మార్కులు సాధించి రాష్ట్రంలోనే అత్యుత్తమ ప్రతిభ కనబరిచింది. హారిక ఐదవ తరగతి నుంచి లచ్చగూడెం కస్తూరిబాయ్ హాస్టల్లో విద్యాభ్యాసం అభ్యసిస్తుంది. ఆదివారం ఇంటర్మీడియట్ బోర్డు విడుదల చేసిన ఫలితాల్లో 992/1000 స్టేట్ ర్యాంక్ సాధించింది.ఇంతటి ప్రతిభ కనపరిచిన హారిక కి బంధువులు స్నేహితులు, జగన్నాధపురం .గ్రామ ప్రజలు,అధ్యాపక బృందం తదితరులు అభినందనలు తెలియజేశారు.

# డ్రగ్స్ కంట్రోల్ అడ్మినిస్ట్రేషన్ ఆరోగ్య వారోత్సవాలు.




- **ముఖ్య అతిథిగా పాల్గొన్న జిల్లా ప్రోహిబిషన్ అండ్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ జానయ్య.**
- **డీఎం, హెచ్ ఓ తుకారాం రాథోడ్.**
- **అలవాటుగా మారే మందుల దుర్వినియోగంపై సమగ్ర అవగాహన సదస్సు ర్యాలీ.**

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పెన్ సత్తా, ఏప్రిల్ 12:**
తెలంగాణ ప్రభుత్వ కార్యక్రమం ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక'లో భాగంగా ఆరోగ్య వారోత్సవాల సందర్భంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా డ్రగ్స్ కంట్రోల్ అడ్మినిస్ట్రేషన్ ఆధ్వర్యంలో అలవాటుగా మారే మందుల దుర్వినియోగం పై సమగ్ర అవగాహన సదస్సు ర్యాలీ నిర్వహించారు.మందుల నాణ్యత, లభ్యత నిబంధనల అమలును నిర్ధారించడం ఈ కార్యక్రమం యొక్క ప్రధాన ఉద్దేశ్యం. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలో జరిగిన ఈ అవగాహన సదస్సులో డ్రగ్స్ కంట్రోల్ విభాగం అధికారులు ఈ క్రింది అంశాలపై వివరణాత్మక సమాచారాన్ని అందించారు: అలవాటుగా మారే మందుల దుర్వినియోగం వాటి వల్ల కలిగే దుష్ప్రభావాల పై అవగాహన. యాంటీబయాటిక్స్ దుర్వినియోగం యాంటీ-మైక్రోబియల్ రెసిస్టెన్స్ (సూక్ష్మజీవుల నిరోధకత)షెడ్యూల్ హెచ్ 2 మందుల కోసం క్యుఆర్ కోడ్ వెరిఫికేషన్‌ను ప్రోత్సహించడం. క్యు ఆర్ కోడ్ ఆధారంగా మందుల వల్ల కలిగే దుష్ప్రభావాలను (సైడ్ ఎఫెక్ట్) రిపోర్ట్ చేయడం.
లైసెన్స్ పొందిన ఫార్మసీల ఆన్‌లైన్ వెరిఫికేషన్. నకిలీ మందులకు సంబంధించి ఫిర్యాదుల కోసం డ్రగ్స్ కంట్రోల్ అడ్మినిస్ట్రేషన్ హెల్ప్‌లైన్ (1800-599-6969) వినియోగం.ఈ కార్యక్రమంలో ఫార్మసీ కళాశాల విద్యార్థులు, ఫార్మసిస్టులు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కెమిస్ట్స్ అండ్ డ్రగ్గిస్ట్స్ అసోసియేషన్ సభ్యులు కలిపి సుమారు 150 మంది పాల్గొన్నారు. అవగాహన యాత్రలో భాగంగా ముందుగా ర్యాలీ నిర్వహించి, అనంతరం కూలీ లైన్ లోని కెమిస్ట్స్ అండ్ డ్రగ్గిస్ట్స్ భవన్‌లో సదస్సును ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా, రిజిస్టర్డ్ మెడికల్ ప్రాక్టీషనర్, ప్రిస్క్రిప్షన్ లేకుండా మందులు వాడకూడదని, యాంటీబయాటిక్స్‌ను దుర్వినియోగం చేయకూడదని మందులను బాధ్యతాయుతంగా వాడాలని ప్రతిజ్ఞ చేశారు.
ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రోహిబిషన్ అండ్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ జానయ్య డీఎం ఒ హెచ్ ఓ తుకారాం రాథోడ్ హాజరయ్యారు. మాదకద్రవ్యాల వినియోగాన్ని అరికట్టడంలో విద్యార్థులు ఆరోగ్య రంగ భాగస్వాముల పాత్ర ఎంత కీలకమో వారు వివరించారు. ఈ సందర్భంగా ఫార్మసీ విద్యార్థుల కోసం వ్యాసరచన క్విజ్ పోటీలు నిర్వహించగా, విజేతలకు ప్రోహిబీషన్ అండ్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ పి. విజయ్ రామ్ కుమార్, , ఉమ్మడి ఖమ్మం జిల్లా ఈగల్ ఇన్స్పెక్టర్ చేతుల మీదుగా బహుమతులు అందజేశారు.జిల్లా కెమిస్ట్స్ అసోసియేషన్ ప్రతినిధులు తిరుపతి రెడ్డి, అధ్యక్షులు), రవి కార్యదర్శి లక్ష్మణచారి (కోశాధికారి) అసోసియేషన్ సభ్యులు చురుగ్గా పాల్గొన్నారు. ఖమ్మం సర్కిల్ అసిస్టెంట్ డైరెక్టర్ అరవింద్ కుమార్ ఈ కార్యక్రమాన్ని సమన్వయం చేశారు. ప్రజారోగ్యాన్ని కాపాడటంలో తాము కట్టుబడి ఉన్నామని, అలవాటుగా మారే మందుల దుర్వినియోగాన్ని అరికట్టేందుకు మందుల సరైన వినియోగాన్ని ప్రోత్సహించేందుకు ఇటువంటి అవగాహన కార్యక్రమాలు భవిష్యత్తులోనూ కొనసాగిస్తామని డ్రగ్స్ కంట్రోల్ అడ్మినిస్ట్రేషన్ అధికారులు తెలిపారు.

## తెలంగాణ సాయుధ పోరాట తొలి అమరుడు దొడ్డి కొమురయ్య విగ్రహావిష్కరణ కెర్చుపల్లి గ్రామంలో ఘనంగా నిర్వహించినారు.

**హాజరైన అతిరథులు ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య, బోనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి.**

**వలిగొండ మండలం, పెన్ సత్తా, ఏప్రిల్ 12:**
.కెర్చుపల్లి గ్రామంలో తెలంగాణ సాయుధ పోరాట యోధులు తొలి అమరుడు దొడ్డి కొమరయ్య గారి విగ్రహావిష్కరణ ఘనంగా కురుమ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించినారు.
ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులు ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్పు బీర్ల ఐలయ్య బోనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి హాజరై దొడ్డి కొమురయ్య విగ్రహానికి పూలమాలవేసి విగ్రహావిష్కరణ చేసినారు.
ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ మద్దెల మంజుల నాగరాజ్, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు ఎమ్మె వెంకటేశం, కురుమ సంఘం అధ్యక్షులు బర్మ బుచ్చయ్య, పెద్ద కురుమ దయ్యాల యాదయ్య,చిన్నం శ్రీరాములు షెల్పోజి, మరియు కురుమ సంఘం కుటుంబ సభ్యులు బంధుమిత్రులు గ్రామ పెద్దలు వార్డు నెంబర్లు గ్రామపంచాయతీ పాలకవర్గం సభ్యులు పాల్గొని విగ్రహావిష్కరణ ఘనంగా నిర్వహించినారు. కురుమ సంఘం ఆధ్వర్యంలో బోనాలు అమ్మవారికి ఏర్పాటు చేసినారు.
ప్రభుత్వ విప్పు బీర్ల ఐలయ్య బోనగిరి ఎమ్మెల్యే కుంభశీ అనిల్ కుమార్ రెడ్డి,రాష్ట్ర కురుమ సంఘం అధ్యక్షులు క్యామ మల్లేశం నీ సాధారణంగా సర్పంచ్ మంజుల ఆహ్వానించి అమ్మవారి దగ్గర కొబ్బరికాయ కొట్టించినారు, ఈ కార్యక్రమం విజయవంతం చేసిన గ్రామ ప్రజలకు ప్రత్యేక ధన్యవాదాలు సర్పంచ్ మరియు కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు ఎమ్మె వెంకటేశం తెలియజేసినారు.
ఈ కార్యక్రమంలో మండల నాయకులు రేసు బుచ్చిరెడ్డి జక్క జంగారెడ్డి చెరుకు శివయ్య ఎక్స్ ఎంపీపీ నూతి రమేష్ మాజీ డి సి సి ఉపాధ్యక్షులు వాకిటి అనంతరెడ్డి,గరిస రవి, మామిడి సత్తిరెడ్డి,ఐటి పాముల రవీందర్,వెల్వర్తి అభివృద్ధి ప్రదాత రమణ సార్, అనిత నర్సింగ్ బత్తిని సహదేవ్ బత్తిని





లింగయ్య, వంగాల అశోక్ కాసుల వెంకన్న ఉక్కుర్తి స్వామి, భక్తిని సహదేవు కొండూరు సాయి చిన్నంశెట్టి మధు, చిలుకూరి సత్తిరెడ్డి, తుమ్మల వెంకటరెడ్డి, శనిగారపు పాండు, విగ్రహ దాతలు దయ్యాల ప్రవీణ్,బర్మా మధు ను కురుమ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానం చేసినారు, తదితరులు పాల్గొన్నారు. కురుమ సంఘం కుటుంబ సభ్యులు ఎమ్మెల్యేని భవనం గురించి అడిగిన వెంటనే ఏడు లక్షల 50 వేల రూపాయలు నిధులు కేటాయించినారు, అందులో ఫర్నిచర్ కోసం లక్ష రూపాయలు ప్రభుత్వ విప్పు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ఇస్తానని మాట ఇచ్చినారు, వారికి కురుమ సంఘం కుటుంబ సభ్యులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపినారు.

## ద పీపుల్స్ ఆఫ్ గాడ్ చారిటబుల్ ట్రస్ట్ మంగళగూడెం వారి ఆధ్వర్యంలో.. నిరుపేదలైన వారికి ఒక్క పూట ఆకలి తీర్చే ఉచిత ఆహార పంపిణీ



**ఖమ్మం .. పెన్ సత్తా, ఏప్రిల్ 12:** ఖమ్మం ప్రాంతంలో రైల్వే స్టేషన్ పరిసరాలలో..ద పీపుల్స్ ఆఫ్ గాడ్ చారిటబుల్ ట్రస్ట్ వారు ఉచిత ఆహారం ప్యాకెట్స్ ని పంపిణీ చేసారు.సుమారు 60 మందికి ప్రతి నెల ఈ ట్రస్ట్ ద్వారా నిరుపేదలైన వారికి ఒక్క పూట ఆకలి తీర్చడం జరుగుతుంది.అన్నారు.దీనికి సహకరించిన దాతలు బొడ్డు నాగేశ్వరరావు, శ్రీలేఖ హాస్పిటల్( ఎండి ) మరియు వారి సతీమణి విజేత .ఈ ఆహార పొట్లాల పంపిణీ కార్యక్రమంలో ట్రస్ట్ చైర్మన్ సాదిన్ని వీరబాబు ఆనంద్ పాల్, ట్రస్ట్ ట్రెజరర్ మాధవి, సాధిని కృష్ణయ్య, తోకల వెంకన్న, తోకల రమేష్,రుద్ర రేణుక, తోకల లక్ష్మి, సాదిన్ని పద్మమ్మ, తోకల మాధవి, లింగన్న బోయిన స్వాతి మరియు ఇతర స్త్రీలు పాల్గొన్నారు.

## శ్రీ కోదండ రామాలయంలో స్వామివార్ల పవళింపు సేవ.





**చింతకాని పెన్ సత్తా, ఏప్రిల్ 12: ప్రతినిధి.**నాగులవంచ గ్రామంలో వేంచేసియున్న శ్రీ కోదండ రామాలయంలో శ్రీరామనవమి పండుగ శుభ సందర్భంగా శ్రీ సీతారాముల కళ్యాణం మహోత్సవం అంగరంగ వైభవంగా జరుపుకొని శ్రీ సీతారామచంద్రుల స్వామివార్ల 16 రోజుల పండగ శుభ సందర్భంగా స్వామివార్ల పవళింపు సేవ లో పాల్గొన్న నాగులవంచ గ్రామ సర్పంచ్ నారగాని రాంబాయి శ్రీనివాసరావు.ఈ కార్యక్రమంలో మత్కేపల్లి వ్యవసాయ మార్కెట్ చైర్మన్ అంబటి వెంకటేశ్వరరావు, శ్రీ గజగిరి లక్ష్మీనరసింహస్వామి మరియు శ్రీ కోదండ రామస్వామి దేవాలయ చైర్మన్ ముత్తినేని వెంకటేశ్వరరావు,దేవాలయ కమిటీ డైరెక్టర్స్ వెచ్చ మంగపతి రావు, ఏటుకూరి శిరీష,పడిశాల మైసయ్య, సిరిశాని బాబు, వేముల కృష్ణ, గ్రామ పెద్దలు, భక్తులు పాల్గొన్నారు.

## ఇంటర్ ఫలితాల్లో చింతకాని విద్యార్థిని సంచలనం -- 1000కి 976 మార్కులతో సత్తా చాటింది

**చింతకాని పెన్ సత్తా, ఏప్రిల్ 12:**
ప్రతినిధి.ఏప్రిల్ 12: మధిర నియోజకవర్గంలోని చింతకాని గ్రామానికి చెందిన విద్యార్థిని తూము మానస ఇంటర్మీడియట్ ఫలితాల్లో అత్యధిక మార్కులు సాధించి సత్తా చాటింది. వివరాల్లోకి వెళితే మధిర మహాత్మా జ్యోతిబా పూలే బీసీ గురుకుల కళాశాలలో ఇంటర్మీడియట్ రెండో సంవత్సరం చదువుతున్న తూము మానస అత్యుత్తమ ప్రతిభ కనబరిచి 1000 మార్కులకు 976 మార్కులు సాధించింది. దీంతో కళాశాలకు మంచి పేరు తీసుకువచ్చింది.చింతకాని గ్రామానికి చెందిన తూము సైదులు, దసరమ్మ దంపతుల కుమార్తె అయిన మానస, పేద కుటుంబ నేపథ్యం నుంచి వచ్చినప్పటికీ పట్టుదల, క్రమశిక్షణతో చదివి ఉన్నత ఫలితాలు సాధించింది. కుమార్తె సాధించిన విజయంపై తల్లిదండ్రులు ఆనందం వ్యక్తం చేశారు. విద్యార్థిని సాధించిన విజయం పట్ల కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపక బృందం హర్షం వ్యక్తం చేశారు. గురుకుల విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించాలనే ప్రభుత్వ లక్ష్యానికి టి. మానస విజయం నిదర్శనమని యాజమాన్యం పేర్కొంది.



అనంతరం కళాశాల ఆవరణలో విద్యార్థినిని ఘనంగా సన్మానించి, భవిష్యత్తులో మరిన్ని ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆకాంక్షించారు. గ్రామానికి పేరు తెచ్చిన మానసను స్థానిక ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు, తోటి విద్యార్థులు అభినందించారు.

# దేశంలో ఒక తుక్డే-తుక్డే గ్యాంగ్ ఉంది




తృణమూల్ కాంగ్రెస్‌పై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ. ఉత్తర బంగాల్ అభివృద్ధికి సరిపడా నిధులు కేటాయించకుండా నిర్లక్ష్యం చేస్తోందని ఆరోపించారు. అదే క్రమంలో మదర్సాలకు సుమారు రూ. 6,000 కోట్లు కేటాయించారని విమర్శించారు. ఈ ప్రాంత ప్రజల కనీస అవసరాలను విస్మరించి, బుజ్జగింపు రాజకీయాల్లో బిజీగా ఉందన్నారు. ఈశాన్య భారతాన్ని దేశాన్ని కలిపే వ్యూహాత్మకమైన సిలిగుఢి కారిడార్‌ను విడదీస్తామని 'తుక్డే-తుక్డే' ముఠా బెదిరిస్తోందన్నారు. అలాంటి వారికి ఎవీజ తన బుజ్జగింపు రాజకీయాల కోసం వీధుల్లో నుంచి పార్లమెంటు వరకు మద్దతు ఇచ్చిందని ప్రధాని ఆరోపించారు. ఉత్తర బంగాల్ నగరమైన సిలిగుఢిలోని కవాఖాలి మైదానంలో జరిగిన ఎన్నికల సభలో ప్రసంగించారు. ఈశాన్య ప్రాంతానికి ముఖద్వారంగా నిలిచే ఈ కారిడార్‌ను భారీ ఎత్తున అభివృద్ధి చేసేందుకు కేంద్ర ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు.

"దేశంలో ఒక 'తుక్డే-తుక్డే' గ్యాంగ్ ఉంది. అది సిలిగుఢి కారిడార్‌ను దేశం నుంచి విడదీస్తామని బెదిరిస్తోంది. వారు ఈశాన్య ప్రాంతాన్ని దేశం నుంచి వేరు చేయాలని కోరుకున్నారు. బుజ్జగింపు రాజకీయాలకు పాల్పడే ఎవీజ, అటువంటి వ్యక్తులకు వీధుల నుంచి పార్లమెంటు వరకు మద్దతు ఇస్తోంది. అదే ఎవీజ యొక్క నిజస్వరూపం. బీజేపీ దృష్టిలో సిలిగుఢి కారిడార్ అనేది దేశం, భద్రత, సమృద్ధికి సంబంధించిన ఒక కీలక మార్గం. ఈ ప్రాజెక్టు బంగాల్, సిక్కింలో రవాణా అనుసంధానాన్ని, వాణిజ్యాన్ని, పర్యాటకాన్ని భారీగా పెంపొందిస్తుంది. అయితే, కేంద్ర ప్రభుత్వం చేపట్టే ప్రతి ప్రాజెక్టుకు ఎవీజ అడ్డుపడుతోంది. ఉత్తర బంగాల్ పట్ల చూపుతున్న వివక్షకు ఎవీజ ప్రభుత్వ బడ్జెట్ ఒక నిదర్శనం. ఈ క్రూరమైన ప్రభుత్వం మదర్సాల కోసం సుమారు రూ. 6,000 కోట్ల బడ్జెట్‌ను కేటాయించింది. కానీ ఉత్తర బంగాల్‌లోని ఇంత విశాలమైన ప్రాంతం అభివృద్ధికి మాత్రం తగినంత బడ్జెట్‌ను కేటాయించడం లేదు. ఎవీజ పగలు, రాత్రి తేడా లేకుండా తన సొంత ప్రత్యేక ఓటు బ్యాంకును ప్రసన్నం చేసుకోవడంలోనే నిమగ్నమై ఉంది. ఉత్తర బంగాల్‌లోని అనేక జిల్లాల్లో భారీ వర్షాల బీభత్సంతో అంతటా అల్లకల్లోలం నెలకొంది. ఆ సమయంలో ఈ ఎవీజ ప్రభుత్వం కోల్‌కతాలో సంబరాలు చేసుకుంటోంది. ఎవీజ అనేది ఉత్తర బంగాల్ వ్యతిరేక పార్టీ."

15 ఏళ్ల పాలనలో రాష్ట్రాన్ని నాశనం చేసిందని, కేంద్ర పథకాల అమలును అడ్డుకుందని ప్రధాని మోదీ ఆరోపించారు. దీని ఫలితంగా 25 శాతంలోపు పనులు మాత్రమే పూర్తయ్యాయని చెప్పారు. ఎవీజ గిరిజన, మహిళా, యువజన వ్యతిరేక పార్టీ అని విమర్శించారు. ఈ క్రమంలోనే 'డబుల్ ఇంజిన్' ప్రభుత్వానికి ఓటు వేయాలని ప్రజలకు పిలుపునిచ్చిన మోదీ, బంగాల్ రెట్టింపు వేగంతో అభివృద్ధిని సాధిస్తుందని చెప్పారు. బంగాల్ ప్రజల్లో తాను గమనిస్తున్న ఉత్సాహాన్ని బట్టి చూస్తే రాబోయే ఎన్నికల్లో ఎవీజ ఓటమి ఖాయమని తనకు నమ్మకం కలిగిందన్నారు.

"బంగాల్‌లోని వివిధ ప్రాంతాలను సందర్శించాను. అక్కడ యువత, తల్లులు, సోదరీమణులు, వృద్ధులు, గ్రామస్థుల్లో నేను చూసిన ఉత్సాహం, శక్తి, ఆవేశం నిజంగా అద్భుతం. ప్రజలు ఎన్నో కష్టాలను ఎదుర్కొని, మైళ్లు తరబడి నడిచి అక్కడికి వచ్చారు. బంగాల్ ఇప్పుడు మార్పు కోసం దృఢంగా నిశ్చయించుకుంది. ఈసారి ఎవీజ అధికారం కోల్పోవడం ఖాయం. మే 4వ తేదీ తర్వాత, బీజేపీ ప్రభుత్వం ఏర్పడుతుంది. అప్పుడు గత 15 ఏళ్లలో గడిపిన ప్రతి క్షణానికి మీరు లెక్క చెప్పాల్సి ఉంటుంది. ప్రతి పైసాకు మీరు జవాబుదారీగా ఉండాలి." అని ప్రధాని మోదీ అన్నారు. బంగాల్?లో రెండు దశల్లో అసెంబ్లీ ఎన్నికల జరగనున్నాయి. ఏప్రిల్ 23న మొదటి దశ, ఏప్రిల్ 29న రెండో దశ పోలింగ్ జరగనుంది. కాగా, మే 4న ఓట్ల లెక్కింపు జరుగుతుంది.

# అమర్‌నాథ్ యాత్ర జులై 3 నుంచి ప్రారంభం



దక్షిణ కశ్మీర్‌లోని పవిత్ర హిందూ క్షేత్రం అమర్‌నాథ్ యాత్ర 2026కు సంబంధించి తేదీలను జమ్మూకశ్మీర్ ప్రభుత్వం ఖరారు చేసింది. ఈ ఏడాది యాత్ర జూలై 3 నుంచి ప్రారంభమై, మొత్తం 57 రోజుల పాటు కొనసాగి ఆగస్టు 28న రక్షా బంధన్ సందర్భంగా ముగియనుంది. జమ్మూకశ్మీర్ లెఫ్టినెంట్ గవర్నర్ మనోజ్ సిన్హా ఆ విషయాన్ని అధికారికంగా ప్రకటించారు. ఆయన శ్రీ అమర్‌నాథ్‌జీ శ్రైన్ బోర్డు (రాూాదీ) చైర్మన్‌గా కూడా వ్యవహరిస్తున్నారు.

**ఆన్‌లైన్‌తో పాటు ఆఫ్‌లైన్‌లో కూడా**

యాత్ర ప్రారంభానికి ముందు జ్యేష్ఠ పౌర్ణమి సందర్భంగా జూన్ 29న తొలి పూజ (ప్రథమ పూజ) నిర్వహించనున్నారు. ఈ పూజతో యాత్రకు శుభారంభం అవుతుంది. ప్రతీ ఏడాది లాగే ఈసారి కూడా దేశం నలుమూలల నుంచి లక్షలాది మంది భక్తులు పాల్గొనే అవకాశం ఉంది. యాత్రలో పాల్గొనాలనుకునే భక్తుల కోసం ఏప్రిల్ 15 నుంచి ముందస్తు రిజిస్ట్రేషన్ ప్రక్రియ ప్రారంభం కానుంది. ఇది ఆన్‌లైన్‌తో పాటు ఆఫ్‌లైన్‌లో కూడా అందుబాటులో ఉంటుంది.

**ప్రతి యాత్రికుడికి రిజిస్ట్రేషన్ తప్పనిసరి**

దేశవ్యాప్తంగా ఉన్న సుమారు 550కి పైగా బ్యాంక్ శాఖల్లో నమోదు చేసుకునే అవకాశం కల్పించారు. ముఖ్యంగా జమ్మూ కాశ్మీర్ బ్యాంక్, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, పంజాబ్ నేషనల్ బ్యాంక్, యెస్ బ్యాంక్ వంటి బ్యాంకులు ఈ ప్రక్రియలో భాగస్వామ్యం అవుతున్నాయి. అదేవిధంగా అధికారిక వెబ్‌సైట్ ద్వారా కూడా సులభంగా రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చు. యాత్రలో పాల్గొనే భక్తులకు వయోపరిమితులు కూడా విధించారు. 13 సంవత్సరాల లోపు పిల్లలు, 70 సంవత్సరాల పైబడిన వృద్ధులకు యాత్రలో పాల్గొనే అనుమతి లేదు. భక్తుల భద్రత దృష్ట్యా ఈ నిర్ణయం తీసుకున్నారు. అంతేకాకుండా ప్రతి యాత్రికుడికి రిజిస్ట్రేషన్ తప్పనిసరిగా ఉండాలని అధికారులు స్పష్టం చేశారు. అమర్‌నాథ్ యాత్ర రెండు ప్రధాన మార్గాల ద్వారా కొనసాగుతుంది. అనంతనాగ్ జిల్లాలోని నున్వాన్--పహల్గాం మార్గం సంప్రదాయ మార్గంగా పరిగణించబడుతుంది. ఇది సుమారు 48 కిలోమీటర్ల పొడవు కలిగి ఉంటుంది. మరోవైపు గందర్‌బల్ జిల్లాలోని బాల్టాల్ మార్గం సుమారు 14 కిలోమీటర్ల మాత్రమే ఉన్నప్పటికీ, ఇది కొంచెం కఠినమైన మార్గంగా భావిస్తారు. భక్తులు తమ సామర్థ్యాన్ని బట్టి ఈ రెండు మార్గాల్లో ఏదైనా ఒకదాన్ని ఎంచుకోవచ్చు.

యాత్రను సురక్షితంగా, సజావుగా నిర్వహించేందుకు జమ్మూకశ్మీర్ ప్రభుత్వం విస్తృత ఏర్పాట్లు చేస్తోంది. భద్రతా చర్యలను మరింత బలోపేతం చేయడంతో పాటు వైద్య సదుపాయాలు, రవాణా, నివాస ఏర్పాట్లపై ప్రత్యేక దృష్టి పెట్టింది. గత కొన్నేళ్లుగా బోర్డర్ రోడ్స్ ఆర్గనైజేషన్ (దీ=ా) ద్వారా పహల్గాం, బాల్టాల్ మార్గాలను మెరుగుపరిచారు. రహదారులను విస్తరించి, పక్కాగా నిర్మించడం వల్ల యాత్రికులకు ప్రయాణం మరింత సౌకర్యవంతంగా మారింది. ఈసారి యాత్రలో భాగంగా సాంస్కృతిక కార్యక్రమాలకు కూడా ప్రాధాన్యం ఇస్తున్నారు. శ్రీనగర్, జమ్మూ ప్రాంతాల్లో బాబా బర్ఫానిగా ప్రసిద్ధి చెందిన అమర్‌నాథ్ స్వామికి అంకితంగా లేజర్, సౌండ్ షోలను ఏర్పాటు చేయనున్నారు. ఈ కార్యక్రమాల ద్వారా జమ్మూ-కాశ్మీర్ ఆధ్యాత్మిక, సాంస్కృతిక వారసత్వాన్ని ప్రతిబింబించేలా ప్రణాళికలు సిద్ధం చేశారు. ఇక భక్తుల భద్రత కోసం బీమా పరిమితిని కూడా పెంచారు. యాత్రికులు, సేవా సిబ్బంది, అధికారులు, పూజారులు, తాత్కాలిక కార్మికులకు ప్రమాద బీమాను రూ.5 లక్షల నుంచి రూ.10 లక్షలకు పెంచినట్లు అధికారులు తెలిపారు. ఇది యాత్రలో పాల్గొనే వారందరికీ అదనపు భరోసా కల్పించనుంది.

ప్రతి సంవత్సరం లక్షలాది మంది భక్తులు పాల్గొనే అమర్‌నాథ్ యాత్ర దేశంలోనే అత్యంత ముఖ్యమైన ఆధ్యాత్మిక యాత్రలలో ఒకటిగా గుర్తింపు పొందింది. 3,880 మీటర్ల ఎత్తులో ఉన్న అమర్‌నాథ్ గుహలో సహజంగా ఏర్పడే మంచు శివలింగాన్ని దర్శించుకోవడం కోసం భక్తులు కష్టసాధ్యమైన ప్రయాణాన్ని చేపడతారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు పూర్తి చేసి, భక్తులకు సురక్షితమైన, సౌకర్యవంతమైన యాత్ర అనుభవాన్ని అందించేందుకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటోంది. ఏప్రిల్ 15 నుంచి ప్రారంభమయ్యే రిజిస్ట్రేషన్ ప్రక్రియలో పాల్గొని, ముందుగానే ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని అధికారులు భక్తులకు సూచిస్తున్నారు.

# మహిళల రిజర్వేషన్ అమలుకు కేంద్రం తొందరపాటు



కేంద్ర ప్రభుత్వంపై కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే విమర్శలు గుప్పించారు. బంగాల్, తమిళనాడు అసెంబ్లీ ఎన్నికలు జరుగుతున్న తరుణంలో పార్లమెంట్ ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేసి మహిళా రిజర్వేషన్ల చట్టం అమలు చేయడానికి మోదీ సర్కార్ యత్నిస్తోందని ఆరోపించారు. ఇది కేవలం రాజకీయ లబ్ధి కోసమే మహిళా రిజర్వేషన్ల చట్టం అమలుకు కేంద్రం తొందరపెడుతోందన్న భావనను బలపరుస్తోందని విమర్శించారు. ఈ మేరకు భారత ప్రధాని నరేంద్ర మోదీకి ఖర్గే లేఖ రాశారు. "ఏప్రిల్ 16 నుంచి నారీ శక్తి వందన్ అధినియంపై చర్చించేందుకు ఏర్పాటు చేసిన పార్లమెంట్ ప్రత్యేక సమావేశానికి సంబంధించిన మీ ( మోదీ) లేఖ నాకు అందింది. నారీ శక్తి వందన్ అధినియం-2023ని పార్లమెంట్ 2023 సెప్టెంబర్‌లో ఏకగ్రీవంగా ఆమోదించింది. ఈ కీలకమైన చట్టం తక్షణమే అమలులోకి రావాలని నేను అప్పుడే డిమాండ్ చేశాను. ఈ చట్టాన్ని తక్షణమే అమలు చేయడానికి విస్తృత ఏకాభిప్రాయం ఉందని మీరు (మోదీ) లేఖలో పేర్కొన్నారు. అయినప్పటికీ దాన్ని ఇప్పటివరకు ఎందుకు అమలు చేయలేదు. " అని ఖర్గే పేర్కొన్నారు. కాగా, ఏప్రిల్ 16 నుంచి నారీ శక్తి వందన్ అధినియంపై చర్చించేందుకు పార్లమెంట్ ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు కాంగ్రెస్ చీఫ్ మల్లికార్జున ఖర్గేకు ప్రధాని మోదీ ఇటీవలే లేఖ రాశారు. ఆ లేఖకు తాజాగా ఖర్గే బదులిచ్చారు.

"నారీ శక్తి వందన్ అధినియం పార్లమెంట్‌లో ఆమోదం పొంది 30 నెలలు గడిచింది. ఇప్పుడు మమ్మల్ని పరిగణలోకి తీసుకోకుండానే ఈ పార్లమెంట్ ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేశారు. అంతేకాకుండా జరగబోయే నియోజకవర్గాల పునర్విభజనకు సంబంధించిన ఎటువంటి వివరాలను వెల్లడించకుండానే, మళ్లీ మా సహకారాన్ని కోరుతున్నారు. నియోజకవర్గాల పునర్విభజన, ఇతర అంశాలకు సంబంధించిన వివరాలు లేకుండా ఈ చరిత్రాత్మక చట్టంపై ఎటువంటి ప్రయోజనకరమైన చర్చ జరపడం అసాధ్యం. ఈ విషయమై కేంద్ర ప్రభుత్వం రాజకీయ పార్టీలతో సంప్రదింపులు జరిపిందని మోదీ లేఖలో పేర్కొన్నారు. అయితే ఇదంతా అబద్ధం. ఎందుకంటే బంగాల్ ఎన్నికలు 2026 ఏప్రిల్ 29న ముగుస్తాయి. అవి ముగిసిన తర్వాత ప్రతిపాదిత రాజ్యాంగ సవరణలపై చర్చించేందుకు అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేయాలని ప్రతిపక్ష పార్టీలన్నీ ప్రభుత్వాన్ని కోరాయి. అసెంబ్లీ ఎన్నికల సమయంలో పార్లమెంట్ స్పెషల్ సెషన్ ఏర్పాటు చేయడాన్ని మహిళలకు నిజమైన సాధికారత కల్పించడం కంటే రాజకీయ లబ్ధి కోసం ప్రభుత్వం చట్టం అమలును తొందరపెడుతోందన్న నమ్మకాన్ని మరింత బలపరుస్తోంది"

**'అన్ని పార్టీలు, రాష్ట్రాలకు తమ గొంతుకను వినిపించే ఛాన్స్ ఇవ్వాలి'**

నోట్ల రద్దు, జీఎస్టీ, జనాభా లెక్కలు, ఆర్థిక సంఘం సిఫార్సుల అమలు, పన్నులు వంటి ప్రజా ప్రాముఖ్యత గల విషయాలలో ప్రభుత్వ గత పనితీరు ఏమాత్రం నమ్మకాన్ని కలిగించడం లేదని ఖర్గే ఆరోపించారు. ప్రణాళికలో ఉన్న రాజ్యాంగ సవరణలు కేంద్రం, రాష్ట్రాలు రెండింటినీ ప్రభావితం చేస్తాయని తెలిపారు. ప్రజాస్వామ్యంలో ఎంత చిన్న సవరణ అయినా సరే అన్ని పార్టీలు, రాష్ట్రాలు తమ వాణిని వినిపించడం చాలా ముఖ్యమని అభిప్రాయపడ్డారు. ఈ ప్రత్యేక సమావేశం దేశ ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేయడానికి, అందరినీ కలుపుకొని ముందుకు సాగడానికి ఉద్దేశించినదని మోదీ లేఖలో పేర్కొన్నారని ఖర్గే గుర్తు చేశారు. అయితే నారీ శక్తి వందన్ అధినియమ్- 2023 సవరణతో ముడిపడి ఉన్న నియోజకవర్గాల పునర్విభజన అంశంపై చర్చించడానికి ఏప్రిల్ 29 తర్వాత ఎప్పుడైనా ప్రభుత్వం అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేయాలని తాను సూచిస్తున్నానని వెల్లడించారు. మహిళా రిజర్వేషన్ చట్టం పేరుతో నరేంద్ర మోదీ ప్రభుత్వం రాజకీయాలు చేస్తోందని కాంగ్రెస్ కొద్ది రోజుల క్రితం ఆరోపించింది. అంతేకాకుండా ఆ చట్టానికి అనుసంధానంగా ప్రతిపాదించిన నియోజకవర్గాల పునర్విభజన ప్రక్రియ రాజ్యాంగ విరుద్ధమని మండిపడింది. దీనివల్ల తీవ్ర పరిణామాలు సంభవించవచ్చని విమర్శించింది.

'విపక్షాల అభ్యర్థనను ఖర్గే లేఖలో పునరుద్ఘాటించారు'

మరోవైపు, ప్రధాని మోదీకి మల్లికార్జున ఖర్గే రాసిన లేఖను ఎక్స్‌లో పోస్ట్ చేశారు కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి (కమ్యూనికేషన్స్ ఇన్‌ఛార్జ్) జైరాం రమేశ్. తమిళనాడు, బంగాల్‌లలో ఎన్నికల ప్రచారం మధ్యలో పార్లమెంట్ ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేయడం ఎన్నికల ప్రవర్తనా నియమావళిని ఉల్లంఘించడమేనని కాంగ్రెస్ అధ్యక్షుడు ఖర్గే ప్రధాని మోదీకి లేఖ రాశారని పేర్కొన్నారు. 2026 ఏప్రిల్ 29 తర్వాత ఎప్పుడైనా అఖిలపక్ష సమావేశాన్ని ఏర్పాటు చేయాలన్న ప్రతిపక్షాల అభ్యర్థనను ఖర్గే పునరుద్ఘాటించారని రమేశ్ తన పోస్ట్‌లో వెల్లడించారు.

## పేర్లు మార్చినంత మాత్రాన వాస్తవాలను మార్చలేరు



అరుణాచల్‌ప్రదేశ్‌లోని పలు ప్రాంతాలకు చైనా పేర్లు పెట్టడంపై భారత్ తీవ్రంగా మండిపడింది. చైనా చేస్తున్న ఈ తరహా ప్రయత్నాలను నిర్ద్వంద్వంగా తిరస్కరిస్తున్నట్లు తెలిపింది. ఈ మేరకు విదేశాంగ శాఖ ప్రకటన విడుదల చేసింది. భారత భూభాగంలోని ప్రాంతాలకు కల్పిత పేర్లు పెట్టడం ద్వారా చైనా సృష్టిస్తున్న అబద్ధపు కథనాలు ఏమాత్రం చెల్లవని పేర్కొంది. అరుణాచల్‌ప్రదేశ్ భారత్‌లో అంతర్భాగమని విదేశాంగ శాఖ అధికార ప్రతినిధి రణధీర్ జైశ్వాల్ పునరుద్ఘాటించారు. భవిష్యత్తులోనూ భారత్‌లో భాగంగానే ఉంటుందని చెప్పారు. పేర్లు మార్చినంత మాత్రాన వాస్తవాలను మార్చలేరని స్పష్టం చేశారు. ఇరు దేశాల మధ్య సంబంధాలను సాధారణ స్థితికి తెచ్చేందుకు జరుగుతున్న ప్రయత్నాలకు ఈ చర్యలు అడ్డంకిగా మారుతున్నాయని జైస్వాల్ అభిప్రాయపడ్డారు. ఇటువంటి చర్యలు భారత్-చైనా సంబంధాల్లో ప్రతికూలతను నింపుతాయని పేర్కొన్నారు. పరస్పర అవగాహనను పెంపొందించుకునే ప్రయత్నాలను దెబ్బతీసే పనులకు చైనా స్వస్తి పలకాలని రణధీర్ జైశ్వాల్ హితవు పలికారు. ఇదిలా ఉండగా, ఇండియా-చైనా సంబంధాలు 2020లో తూర్పు లద్దాఖ్ సరిహద్దు ఉద్రిక్తతల తర్వాత తీవ్రంగా దెబ్బతిన్నాయి. ఆ ఘటనల అనంతరం ఇరు దేశాలు సంబంధాలను పునరుద్ధరించేందుకు ఇరు పక్షాలు అనేక చర్యలు చేపట్టాయి. అయితే ఈ తరహా పరిణామాలు మళ్లీ ఉద్రిక్తతలను పెంచే అవకాశం ఉందని విశ్లేషకులు భావిస్తున్నారు. కాగా, అరుణాచల్ ప్రదేశ్‌ను దక్షిణ టిబెట్‌గా పేర్కొంటూ తన హక్కు ఉందని చైనా వాదిస్తోంది. ఈ ప్రాంతాన్ని జాంగ్నాన్‌గా పిలుస్తోంది. కానీ భారత్ మాత్రం ఈ వాదనలను పూర్తిగా తిరస్కరిస్తోంది.

## బిహార్‌లో కొత్త ప్రభుత్వ ఏర్పాటుకు రంగం సిద్ధం

బిహార్‌లో కొత్త ప్రభుత్వ ఏర్పాటుకు రంగం సిద్ధమైంది. ముఖ్యమంత్రి నీతీశ్ కుమార్ ఇటీవల రాజ్యసభ సభ్యత్వాన్ని స్వీకరించి, శాసన మండలికి రాజీనామా చేశారు. ఈ క్రమంలో బీజేపీ, జేడీయూ నాయకులు ఆయనతో క్రమం తప్పకుండా సమావేశమవుతూ, భవిష్యత్ వ్యూహాలను రూపొందిస్తున్నారు. ఈ నేపథ్యంలో రాష్ట్రంలో కొత్త ప్రభుత్వం ఏర్పాటు చేయాల్సిన అవశ్యకత ఏర్పడిందని జేడీయూ జాతీయ కార్యనిర్వాహక అధ్యక్షుడు సంజయ్ కుమార్ ఝా పేర్కొన్నారు. అయితే ఆ ప్రక్రియ ఏప్రిల్ 13 తర్వాత ప్రారంభమవుతుందని ఆయన తెలిపారు. ఆదివారం, జేడీయూ అధినేత నీతీశ్ కుమార్‌ను కలిసిన అనంతరం సంజయ్ ఝా విలేకరులతో మాట్లాడారు. "బీజేపీ నేతృత్వంలో కొత్త ప్రభుత్వం ఏర్పడేందుకు వీలుగా, నీతీశ్ ముఖ్యమంత్రి త్వరలో పదవి నుంచి వైదొలుగుతారని భావిస్తున్నాం. ఈ ప్రక్రియ ఏప్రిల్ 13 తర్వాత ప్రారంభమవుతుందని నేను భావిస్తున్నా" అయితే, సంజయ్ ఝా వెంట ఉప ముఖ్యమంత్రి సామ్రాట్ చౌధరీ, జేడీయూ సీనియర్ నేత, పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి విజయ్ కుమార్ చౌదరి కూడా ఉన్నారు. ఈ సందర్భంగా విజయ్ కుమార్ చౌదరి విలేకరులతో మాట్లాడారు. బీజేపీ సిఫార్సు మేరకు ఎన్?డీఏ శాసనసభ్యులు కొత్త ముఖ్యమంత్రిని ఎన్నుకుంటారని తెలిపారు. "కొత్త ప్రభుత్వం ఏర్పాటులో బీజేపీ కీలక పాత్ర పోషించాల్సి ఉంది. ఈ విషయాల్లో వారికి ఒక నిర్దిష్ట ప్రక్రియ ఉంటుంది. వారు తమ ప్రణాళికతో ముందుకు వచ్చిన తర్వాత, తదుపరి చర్యలు జరుగుతాయి. బిహార్‌లో మొదటి సారిగా బీజేపీ ముఖ్యమంత్రి పదవిని పొందేందుకు సిద్ధంగా ఉన్నప్పటికీ, ఆ అభ్యర్థిని మాత్రం కేంద్ర నాయకత్వమే ఎంపిక చేస్తుంది. అనంతరం ఎన్‌డీఏ శాసనసభ పక్షం ఆ పేరును ఆమోదిస్తుంది" అని విజయ్ కుమార్ చౌధరీ పేర్కొన్నారు.

**బిహార్ తదుపరి సీఎం ఎవరు**

ఇదిలా ఉండగా, బిహార్‌లో తొలిసారి బీజేపీ సర్కార్ ఏర్పాటుకు రంగం సిద్ధమైంది. చాలా కాలంగా సీఎం పదవిలో కొనసాగిన నీతీశ్‌కుమార్ రాజ్యసభకు వెళ్లడంతో కమలం పార్టీకి మార్గం సుగమమైంది. దీంతో బీజేపీ నుంచి ముఖ్యమంత్రి పదవి ఎవరు చేపడతారనే విషయం తీవ్ర చర్చనీయాంశమైంది. అయితే, సీఎం రేసులో బిహార్ ఉపముఖ్యమంత్రి సామ్రాట్ చౌధరీ, కేంద్ర హోంశాఖ సహాయమంత్రి నిత్యానందరాయ్, ఉప ముఖ్యమంత్రి విజయ్ సిన్హా పేర్లు ఎక్కువగా వినిపిస్తున్నాయి. అయితే, ఉప ముఖ్యమంత్రిగా నీతీశ్? కుమారుడు, నిశాంత్ కుమార్ బాధ్యతలు చేపట్టే అవకాశం ఉన్నట్లు ప్రచారం జరుగుతోంది.

**ఉప ముఖ్యమంత్రిగా నిశాంత్ కుమార్!**

ఇటీవల నీతీశ్? కుమార్ కుమారుడు నిశాంత్ కుమార్?? కూడా జేడీయూ పార్టీలో చేరారు. పార్టీ ప్రధాన కార్యాలయంలో కేంద్ర మంత్రి లలన్ సింగ్, బిహార్ ఉప ముఖ్యమంత్రి విజయ్ చౌదరి, సీనియర్ నేతలు, మంత్రులు, ఎమ్మెల్యేల సమక్షంలో పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. పార్టీ సభ్యుడిగా జేడీయూ బలోపేతానికి కృషి చేస్తానన్నానని పార్టీలో చేరిన అనంతరం నిశాంత్ చెప్పారు. రాష్ట్రంలో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడమే పార్టీ లక్ష్యమన్నారు. తన తండ్రి నీతీశ్ రాజ్యసభకు వెళ్లడం ఆయన తీసుకున్న వ్యక్తిగత నిర్ణయమని, దానిని తాను స్వాగతిస్తున్నానని పేర్కొన్నారు. అయితే, ఇప్పటి వరకు రాజకీయాలకు దూరంగా ఉన్న నిశాంత్, నీతీశ్ రాజ్యసభకు నామినేషన్ దాఖలు చేసిన కొన్ని రోజుల తర్వాత రాజకీయాల్లో అడుగుపెట్టారు. ఇక తదుపరి బిహార్? ముఖ్యమంత్రి ఎవరనేది వేచి చూడాలి.

## మహిళా రిజర్వేషన్‌ను అమలుచేసే టైం వచ్చింది

మహిళా రిజర్వేషన్ చట్టాన్ని దాని నిజమైన స్ఫూర్తితో అమలుచేసే సమయం వచ్చిందంటూ లోక్‌సభ, రాజ్యసభ ఫ్లోర్ లీడర్లకు ప్రధానమంత్రి నరేంద్రమోదీ లేఖ రాశారు. 2029 లోక్‌సభ, అసెంబ్లీ ఎన్నికల నుంచి మహిళా రిజర్వేషన్ కోటా అమల్లోకి వస్తుందని ఆయన వెల్లడించారు. మహిళా రిజర్వేషన్ చట్టం (నారీ శక్తి వందన్ అధినియం)తో ముడిపడిన సవరణ బిల్లులను ఏకగ్రీవంగా ఆమోదించడానికి లోక్‌సభ, రాజ్యసభ సభ్యులంతా ఏకం కావాలని ప్రధాని పిలుపునిచ్చారు. విస్తృతమైన చర్చల తర్వాతే ఈ చట్టాన్ని త్వరితగతిన అమల్లోకి తేవాలని తమ ప్రభుత్వం నిర్ణయించిందన్నారు.

**ఏప్రిల్ 16 నుంచి పార్లమెంటులో చారిత్రక చర్చ**

"2029 నుంచి మహిళా రిజర్వేషన్ చట్టం అమల్లోకి వస్తే భారత ప్రజాస్వామిక సంస్థలకు కొత్త బలం లభిస్తుంది. వాటిపై ప్రజల విశ్వాసం మరింత బలపడుతుంది. ప్రభుత్వాల పాలనలో ప్రజా భాగస్వామ్యం, ప్రాతినిధ్యం మరింత పెరుగుతుంది. దీనిపై ఏప్రిల్ 16 నుంచి పార్లమెంటులో చారిత్రక చర్చ మొదలుకానుంది. ఇందులో అన్ని పార్టీల ఎంపీలు భాగం కావాలి. కలిసికట్టుగా ముందుకు సాగేందుకు, అందరినీ మనతో కలుపుకు పోయేందుకు పార్లమెంటులో ఏకం అవుదాం. ఈ స్ఫూర్తితోనే నేను మీకు ఈ లేఖను రాస్తున్నాను. ఇప్పటికే మనమంతా అన్ని రంగాల్లో మహిళల ప్రాతినిధ్యాన్ని చూస్తున్నాం. మహిళలు శ్రమ, నిబద్ధతలతో తమ సామర్థ్యాలను చాటుకుంటున్నారు. చట్టసభల్లో మహిళలకు రిజర్వేషన్లు అనే అంశం చాలా దశాబ్దాల పాటు చర్చలకే పరిమితమైంది. కానీ మేం 2023లోనే దానిపై చట్టం చేశాం. ఆ చట్టం ఆమోదాన్ని పొందిన రోజు, భారత దేశ పార్లమెంటరీ ప్రస్థానంలో స్ఫూర్తిదాయక మైలురాయిగా నిలిచిపోతుంది. యావత్ ప్రపంచం ఆ ఘట్టానికి సాక్ష్యంగా నిలిచింది. దేశ జనాభాలో సగం ఉన్న మహిళల రాజకీయ భాగస్వామ్యాన్ని పెంచే దిశగా మా ప్రభుత్వమే ముందడుగు వేసింది. ఇప్పుడు త్వరితగతిన ఆ చట్టాన్ని అమల్లోకి తేవడంపై ఫోకస్ పెట్టాం. దీనితో ముడిపడిన రాజ్యాంగ వ్యవహారాలపై ఇప్పటికే నిపుణులు, రాజకీయ నేతలతో చర్చించాం. దేశ మహిళల అభ్యున్నతి కోసం ప్రత్యేక పార్లమెంటు సెషన్‌లో ఎంపీలంతా ఏకమై మాట్లాడాలి. చారిత్రక మార్పుకు నాంది పలకాలి" అని లేఖలో లోక్‌సభ, రాజ్యసభ ఎంపీలకు ప్రధాని మోదీ పిలుపునిచ్చారు.

RNI:APTEL/2023/87729
పెన్ సత్తా
PEN SATTA Telugu Daily

# ఎడిటోరియల్

## పాపం పాకిస్థాన్.. మరింత సంక్షోభంలో చిక్కుకుపోతుందా..?

పాకిస్థాన్ ప్రస్తుత పరిస్థితి 'ముందు నుయ్యి.. వెనుక గొయ్యి' అన్నట్లుగా తయారైంది. ఒకవైపు ఆర్థిక సంక్షోభం, మరోవైపు సరిహద్దుల్లో యుద్ధ మేఘాలు.. అగ్రరాజ్యం అమెరికా, ఇరాన్ మధ్య శాంతి చర్చలు విఫలమవ్వడంతో అత్యంత నష్టపోయే దేశం ఏదైనా ఉందంటే అది పాకిస్థానే అని చెప్పాలి. విశ్లేషకులు హెచ్చరిస్తున్నట్లుగా పాక్ ప్రాణసంకటంలో పడటానికి గల ప్రధాన కారణాల గురించి తెలుసుకుంటే..

### పాక్ కొంప మునిగినట్లేనా?

అసలే అదొక రోగ్ నేషన్.. శాంతిని కాపాడడం వారికి చాతకాని పని అమెరికా, ఇరాన్ అక్కడ శాంతి చర్చలు అన్నప్పుడే దేశం మొత్తం సందేహించింది. అనుకున్నది అనుకున్నట్లుగానే జరిగింది. అమెరికా–ఇరాన్ మధ్య ఇస్లామాబాద్ వేదికగా జరిగిన శాంతి చర్చలు ఎలాంటి ఫలితం ఇవ్వకుండానే ముగిశాయి. ఇది కేవలం ఆ రెండు దేశాల సమస్య మాత్రమే కాదు.., మధ్యలో ఉన్న పాకిస్థాన్‌కు ఒక పెద్ద తలనొప్పిగా మారింది. అడకత్తెరలో పోకచెక్కగా మారింది పాక్ పరిస్థితి. పశ్చిమ సరిహద్దులో ఇరాన్, ఉత్తర సరిహద్దులో ఆఫ్ఘనిస్తాన్‌తో ఇప్పటికే ఉద్రిక్తతలు ఉన్న తరుణంలో.. ఈ వైఫల్యం పాక్‌ను రణక్షేత్రం వైపు నెట్టేస్తోంది. విశ్లేషకులు చెబుతున్నట్లుగా పాక్ ప్రధానంగా మూడు సవాళ్లు ఎదుర్కోబోతోందట..

### అమెరికా ఎయిర్‌బేస్‌ల డిమాండ్

అమెరికా తన దాడులను తీవ్రం చేయాలనుకుంటే పాకిస్థాన్‌లోని ఎయిర్‌బేస్‌లను వాడేందుకు అనుమతి అడిగే అవకాశం ఉంది. గతంలో కూడా ఇలాంటి సందర్భాలు ఎదురయ్యాయి. ఒకవేళ పాక్ అనుమతిస్తే.. ఇరాన్ తన క్షిపణులను నేరుగా పాకిస్థాన్ వైపు మళ్లిస్తుంది. ఒకవేళ అనుమతి నిరాకరిస్తే.. అమెరికా ఇచ్చే ఆర్థిక సాయం, ఐఎంఎఫ్ రుణాలు ఆగిపోయి పాక్ ఆర్థికంగా కుప్పకూలిపోతుంది.

### సౌదీ ఒప్పందంతో 'యుద్ధం' తప్పదా?

సౌదీ అరేబియాతో పాకిస్థాన్‌కు బలమైన రక్షణ ఒప్పందాలు ఉన్నాయి. ఒకవేళ ఇరాన్–సౌదీ మధ్య యుద్ధ వాతావరణం ఏర్పడితే, ఒప్పందం ప్రకారం పాక్ తన సైన్యాన్ని పంపాల్సి ఉంటుంది. ఇది జరిగితే ఇరాన్ లాంటి శక్తివంతమైన పొరుగు దేశాన్ని శాశ్వతంగా శత్రువుగా మార్చుకోవాల్సి వస్తుంది. పక్కనే ఉన్న ఇరాన్‌ను ఎదిరించడం పాక్ భద్రతకు ఏమాత్రం శ్రేయస్కరం కాదు.

### మూడు వైపులా ముప్పు!

పాకిస్థాన్‌కు ఇది అత్యంత క్లిష్ట సమయం. అటు ఇండియా సరిహద్దు, ఇటు ఆఫ్ఘన్ సరిహద్దు ఇప్పటికే అస్థిరంగా ఉన్నాయి. ఇప్పుడు ఇరాన్ సరిహద్దు కూడా రగిలిపోతే, దేశం మొత్తం ఒక రక్షణ కవచం లేని కోటలా మారిపోతుంది. ఆఫ్ఘనిస్తాన్‌లోని తాలిబన్లు కూడా పాక్‌కు వ్యతిరేకంగా మారుతున్న తరుణంలో, ఇరాన్ కూడా తోడైతే పాక్ సైన్యం దేనిని తట్టుకోగలదు అనేది పెద్ద ప్రశ్న.

ప్రస్తుత పరిస్థితుల్లో పాకిస్థాన్ 'న్యూట్రల్' గా ఉండాలని కోరుకుంటున్నప్పటికీ, అగ్రరాజ్యాల ఒత్తిడి మధ్య అది సాధ్యమయ్యేలా కనిపించడం లేదు. ఇరాన్ వేస్తున్న 10 షరతులకు అమెరికా అంగీకరించకపోవడం, ట్రంప్ హెచ్చరికలు అన్నీ కలిసి పాకిస్థాన్‌ను ఊబిలోకి లాగుతున్నాయి. ఒక రకంగా చెప్పాలంటే, చర్చల వైఫల్యం పాక్ పతనాన్ని వేగవంతం చేసేలా కనిపిస్తోంది.

# పిల్లలు టూత్‌పేస్ట్ మింగేస్తున్నారా!



మీ పిల్లలు బ్రష్ చేసేటప్పుడు పేస్ట్‌ను మింగేస్తున్నారా? అయితే ఇది మీకు చేదు వార్తే.. మనం మామూలుగా తీసుకునే ఈ చిన్న విషయం, మీ పిల్లల మేధోశక్తిని తగ్గించడమే కాకుండా.. వారి ఎముకలను కూడా బలహీనపరుస్తుందని శాస్త్రవేత్తలు హెచ్చరిస్తున్నారు. చిన్న పిల్లలకు బ్రష్ చేయించడం అనేది తల్లులకు ఒక పెద్ద యుద్ధం లాంటిదే. రంగురంగుల ప్యాకింగ్‌లు, తీపి రుచులతో వచ్చే టూత్‌పేస్ట్‌లను చూసి పిల్లలు వాటిని మింగేయడానికి ఆసక్తి చూపిస్తుంటారు. ఏదో ఒకసారి పొరపాటున మింగితే పర్వాలేదు కానీ ఇది అలవాటుగా మారితే మాత్రం వారి భవిష్యత్తుపై తీవ్ర ప్రభావం పడుతుందని ప్రపంచ ఆరోగ్య సంస్థ శాస్త్రవేత్తలు హెచ్చరిస్తున్నారు. టూత్‌పేస్ట్‌లలో దంతాల రక్షణ కోసం వాడే ఫ్లోరైడ్, పరిమితికి మించితే విషతుల్యంగా మారుతుంది. దీర్ఘకాలం పాటు పేస్ట్‌ను మింగే అలవాటు ఉన్న పిల్లల్లో ఈ ఫ్లోరైడ్ ఎముకల్లోనూ శరీరంలోని ఇతర అవయవాల్లోనూ పేరుకుపోతుంది. దీనివల్ల రెండు ప్రధాన ఆరోగ్య సమస్యలు తలెత్తుతాయి. స్కెలిటల్ ఫ్లోరోసిస్: ఇది మరింత ప్రమాదకరమైనది. ఎముకలు పెళుసుగా మారి, చిన్న దెబ్బలకే విరిగిపోయే ప్రమాదం ఉంది. భవిష్యత్తులో కీళ్ల నొప్పులకు ఇది దారితీస్తుంది. ఇటీవలి పరిశోధనల్లో తేలిన మరో షాకింగ్ విషయం ఏమిటంటే.. శరీరంలో ఫ్లోరైడ్ స్థాయిలు అధికమైతే పిల్లల మేధోశక్తి తగ్గే అవకాశం ఉంది. మెదడు ఎదుగుదలపై ఇది ప్రతికూల ప్రభావం చూపుతుందని శాస్త్రవేత్తలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పిల్లలకు బ్రష్ చేసేటప్పుడు పేస్ట్ పరిమాణం విషయంలో తల్లిదండ్రులు ఈ నియమాలు తప్పక పాటించాలి.. 3 ఏళ్లలోపు పిల్లలకు: కేవలం ఒక బియ్యపు గింజంత పరిమాణం మాత్రమే. 3 నుండి 6 ఏళ్ల పిల్లలకు: ఒక బఠాణీ గింజంత మాత్రమే వాడాలి. మౌత్ ఫ్రెష్‌నర్లు: అత్యవసరమైతే తప్ప చిన్న పిల్లలకు మౌత్ వాష్‌లు లేదా ఫ్రెష్‌నర్లు వాడకపోవడమే మంచిది. ఫ్లోరైడ్ రహిత పేస్టు: చిన్న పిల్లలకు ప్రారంభంలో ఫ్లోరైడ్ ఫ్రీ టూత్‌పేస్ట్‌లను అలవాటు చేయడం ఉత్తమం. పర్యవేక్షణ: పిల్లలు బ్రష్ చేస్తున్నంత సేపు వారిపై నిఘా ఉంచాలి. పేస్ట్‌ను ఉమ్మివేయడం వారికి నేర్పించాలి. తియ్యని రుచులకు దూరంగా: మరీ ఎక్కువ తీపి లేదా ఫ్రూట్ ఫ్లేవర్స్ ఉన్న పేస్ట్‌ల కంటే తక్కువ రుచి ఉన్న వాటిని ఎంచుకుంటే వారు తినడానికి ఇష్టపడరు. కూర్చుని కాకుండా: పిల్లలకు బ్రష్ చేయించేటప్పుడు వారి తల కొంచెం ముందుకు వంగి ఉండేలా చూస్తే పేస్ట్ లోపలికి వెళ్లే అవకాశం తగ్గుతుంది. పిల్లల చిరునవ్వు ఎంత ముఖ్యమో, వారి ఆరోగ్యం అంతకంటే ముఖ్యం. పేస్ట్ రుచిగా ఉందని వారు తింటుంటే ముచ్చటపడకుండా, దానివల్ల కలిగే అనర్థాలను గుర్తించి జాగ్రత్తపడండి.

# మిగిలిపోయిన సబ్బులతో ఇన్ని ఉపయోగాలా.?




మిగిలిపోయిన సబ్బు ముక్కలను పడేయాల్సిన అవసరం లేదు. పేపర్ సోప్‌ల తయారీ నుంచి తాళాలు, జిప్‌లను ఈజీ చేయడం వరకు, బట్టల వాసన పోగొట్టడం నుంచి షూలను శుభ్రం చేయడం వరకు అనేక గృహోపయోగాలకు వీటిని సమర్థవంతంగా వినియోగించవచ్చు. ఈ చిట్కాలతో వ్యర్థాలను తగ్గించి, ఇంటి పనులను సులభతరం చేసుకోండి. సాధారణంగా మనం పడేసే చిన్న చిన్న సబ్బు ముక్కలతో ఇంట్లోనే ఎన్నో రకాల ప్రయోజనాలు పొందవచ్చు. ఆ పది అద్భుతమైన చిట్కాలు ఇక్కడ ఉన్నాయి. 1. పేపర్ సోప్ తయారీ:సబ్బు ముక్కలను తురిమి, నీటితో కరిగించి పేస్ట్‌లా చేయాలి. దీనిని ఒక పేపర్‌కు రెండు వైపులా పూసి ఆరబెడితే, ప్రయాణాల్లో వాడుకోవడానికి వీలుగా ఉండే 'పేపర్ సోప్' సిద్ధమవుతుంది. 2. క్లీనింగ్ బ్యాగ్:మిగిలిన సబ్బు ముక్కలను నెట్టెడ్ బ్యాగ్‌లో లేదా పాత సాక్స్‌లో వేసి బేసిన్ దగ్గర ఉంచితే, చేతులు కడుక్కోవడానికి లేదా సింక్ శుభ్రం చేయడానికి చాలా సౌకర్యంగా ఉంటుంది. 3. తాళాలు సులువుగా తిరగడానికి:పాత తాళాలు బిగుతుగా ఉంటే, తాళం చెవికి రెండు వైపులా సబ్బును రుద్ది వాడండి. దీనివల్ల తాళం సులభంగా తెరుచుకుంటుంది. 4. తలుపుల శబ్దాల నివారణ: తలుపులు తీసేటప్పుడు వచ్చే కిర్రుమనే శబ్దాలను ఆపడానికి కీళ్ల వద్ద సబ్బును రుద్దాలి. ఇది నూనె కంటే మెరుగ్గా పనిచేస్తుంది. కింద పడి మురికి అవ్వదు. 5. బీరువాలో సువాసన: బట్టల బీరువాలో మంచి వాసన కోసం సబ్బు ముక్కను టిష్యూ పేపర్‌లో చుట్టి ఉంచండి. ఇది దుర్వాసనను పోగొట్టి బట్టలు తాజాగా ఉండేలా చేస్తుంది.

6. కుట్టుపనిలో సాయం: జీన్స్ వంటి దళసరి బట్టలు కుట్టేటప్పుడు సూది సులభంగా దిగదు. అప్పుడు సూదిని సబ్బులో రెండు మూడు సార్లు గుచ్చి తీస్తే, అది బట్టలోకి సులువుగా వెళ్తుంది. 7. సూట్‌కేసుల సంరక్షణ: చలికాలపు బట్టలు లేదా ఎక్కువ కాలం నిల్వ ఉంచే సూట్‌కేసుల్లో సబ్బు ముక్కలను

ఉంచడం వల్ల బట్టలు మంచి సువాసనతో ఉంటాయి. 8. జిప్పులు ఫ్రీగా రావడానికి:హ్యాండ్‌బ్యాగులు లేదా జాకెట్ల జిప్పులు ఆగిపోతే, వాటిపై సబ్బును రుద్దండి. అది లూబ్రికెంట్‌లా పనిచేసి జిప్పు సులభంగా కదిలేలా చేస్తుంది. 9. షూల దుర్వాసన దూరం: షూల నుంచి వచ్చే చెడు వాసనను పోగొట్టడానికి, చిన్న సబ్బు ముక్కను పల్చటి క్లాత్‌లో చుట్టి రాత్రంతా షూ లోపల ఉంచితే ఉదయానికి మంచి వాసన వస్తుంది. 10. గార్డెనింగ్ చిట్కా: మొక్కల పని చేసేటప్పుడు గోళ్లల్లో మట్టి చేరకుండా ఉండాలంటే, ముందుగా గోళ్ళతో సబ్బును గీకాలి. అలాగే ఒక సాక్స్‌లో సబ్బు ముక్కలు వేసి గార్డెన్‌లో వేలాడదీస్తే పని పూర్తయ్యాక చేతులు కడుక్కోవడానికి వీలుగా ఉంటుంది. ఇలా వ్యర్థంగా పారేసే సబ్బు ముక్కలను తెలివిగా వాడటం వల్ల డబ్బు ఆదా అవ్వడమే కాకుండా పనులు కూడా సులభమవుతాయి.

# కిచెన్ టవల్స్ జిడ్డు వదలట్లేదా



వంటగదిలో మనం వాడే బట్టలు నూనె జిడ్డు, మసాలా మరకలతో త్వరగా పాడైపోతుంటాయి. ఎంత ఉతికినా ఆ జిడ్డు వదలక చిరాకు తెప్పిస్తుంటాయి. ఇంది ప్రతి ఇంట్లో మహిళలు ఫేస్ చేసే పెద్ద సమస్యా.. కానీ ఇకపై మీరు ఈ మురకలను తొలగించేందుకు కష్టపడాల్సిన అవసరం లేదు. మేం చెప్పబోయే ఈ సింపుల్ చిట్కాలను పాటించి మీ వంటింటి బట్టలను మళ్ళీ కొత్తవాటిలా మెరిపించవచ్చో. మన వంటగదిలో ఉపయోగించే ముఖ్యమైన వస్తువుల్లో కిచెన్ టవాల్స్ కూడా ఒకటి. చేతులు తుడుచుకోవడం నుండి వేడి పాత్రలను పట్టుకోవడం వరకు ప్రతిదానిలో ఇవి ఉండాల్సిందే. ఇవి లేకపోతే అసలు కిచెన్‌లో పనే గడవదు. అయితే వీటిని ఎక్కువగా వాడడం వల్ల కొన్ని సార్లు మురికిగా మారుతాయి. వాటి నుంచి దుర్వాసన కూడా వస్తుంది. కొన్నిసార్లు, సబ్బుతో ఉతికిన తర్వాత కూడా, మరకలు గానీ, జిగురు గానీ పూర్తిగా పోవు. కానీ ఇక నుంచి మీరు కంగారు పడాల్సిన అవసరం లేదు. కొన్ని సులభమైన ఇంటి చిట్కాలతో, మీరు వాటిని శుభ్రంగా, తాజాగా, మళ్లీ కొత్త వాటిలాగా మార్చుకోవచ్చు. వేడి నీరు, డిష్ వాష్ లిక్విడ్: నూనె జిడ్డును వదిలించడంలో వేడి నీరు అద్భుతంగా పనిచేస్తుంది. ఇందుకోసం ఒక బకెట్‌లో బాగా మరిగించిన వేడి నీటిని తీసుకోండి. అందులో కొంచెం డిష్ వాష్ లిక్విడ్ కలపండి. ఈ నీటిలో జిడ్డు పట్టిన బట్టలను 2–3 గంటల పాటు నానబెట్టండి. డిష్ వాష్ జెల్ నూనెను త్వరగా కరిగిస్తుంది, ఆ తర్వాత మామూలుగా ఉతికేస్తే జిడ్డు మాయమవుతుంది.

తెల్ల వెనిగర్ : వెనిగర్‌తో కూడా మీరు కిచెన్ టవాల్స్‌ను త్వరగా శుభ్రం చేయవచ్చు. వెనిగర్ కేవలం మరకలనే కాకుండా, బట్టల నుండి వచ్చే చెడు వాసనను కూడా పోగొడుతుంది. ఇందుకోసం అర కప్పు వెనిగర్‌ను నీళ్లలో కలపండి. అందులో కిచెన్ టవల్స్‌ను కాసేపు నానబెట్టండి. తర్వాత పిండి ఆరేయండి. వెనిగర్‌లోని యాసిడ్ గుణాలు మొండి జిడ్డు పొరను వదులుగా చేస్తాయి, దీనివల్ల బట్టలు తళతళలాడుతాయి. బేకింగ్ సోడా: పాతబడిన, మొండి మరకలకు బేకింగ్ సోడా ఒక చక్కని పరిష్కారం. బేకింగ్ సోడాతో కిచెన్ టవాల్స్‌ను క్లీన్ చేసేందుకు. గోరువెచ్చని నీటిలో రెండు చెంచాల బేకింగ్ సోడా వేసి కలపండి. ఈ నీటిలో కిచెన్ టవాల్స్‌ను నానబెట్టండి. కాసేపటి తర్వాత వాటిని మంచినీటిలో పిండి ఆరేయండి. ఇలా చేయడం వల్ల మరకలు పోవడమే కాకుండా, బట్టల్లో ఉండే బ్యాక్టీరియా కూడా నశిస్తుంది. నిమ్మరసం: నిమ్మరసం సహజమైన బ్లీచింగ్ ఏజెంట్‌గా పనిచేస్తుంది. ఇది మీ టవాల్స్‌పై ఉన్న జిడ్డును త్వరగా పోగొడుతుంది. ఇందుకోసం ఎక్కువగా జిడ్డు ఉన్న చోట నేరుగా నిమ్మరసాన్ని రుద్దండి. లేదా నీళ్లలో నిమ్మరసం వేసి ఆ నీటిలో బట్టలను వేసి కాసేపు మరిగించండి. తర్వాత దాన్ని మంచినీటిలో పిండి ఆరేయండి. ఇలా చేయడం వల్ల నూనె వల్ల ఏర్పడిన పసుపు రంగు మరకలు పోయి, బట్టలు మంచి సువాసన వస్తాయి. కిచెన్ టవల్స్ మరీ ఎక్కువగా మురికి అయ్యే వరకు ఆగకుండా, రెండు రోజులకు ఒకసారి పైన చెప్పిన పద్ధతుల్లో శుభ్రం చేసుకుంటే అవి ఎప్పుడూ తాజాగా ఉంటాయి.

# ఆర్సీబీ దంచేసింది

## ముంబయిపై విజయం

## మెరిసిన సాల్ట్, పాటీదార్

**డిఫెండింగ్ ఛాంపియన్ ఆర్సీబీ మళ్లీ గెలుపు బాట పట్టింది. వాంఖడేలో దూకుడైన ఆటతో ఐపీఎల్-19లో మూడో విజయాన్నందుకుంది. సాల్ట్, రజత్ పాటీదార్ విధ్వంసంతో కొండంత స్కోరు చేసిన బెంగళూరు.. కట్టుదిట్టమైన బౌలింగ్‌తో ముంబయికి కళ్లెం వేసింది. విజయంతో టోర్నీని ఆరంభించిన ముంబయికి ఇది వరుసగా మూడో ఓటమి.**



ముంబయి : రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు సత్తా చాటింది. ఆదివారం జరిగిన మ్యాచ్‌లో 18 పరుగుల తేడాతో ముంబయి ఇండియన్స్‌ను మట్టికరిపించింది. 'ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్' ఫిల్ సాల్ట్ (78; 36 బంతుల్లో 6ఐ4, 6ఐ6), రజత్ పాటీదార్ (53; 20 బంతుల్లో 4ఐ4, 5ఐ6) రెచ్చిపోవడంతో మొదట బెంగళూరు 4 వికెట్ల నష్టానికి 240 పరుగులు చేసింది. విరాట్ కోహ్లి (50; 38 బంతుల్లో 5ఐ4, 1ఐ6) అర్ధశతకం సాధించాడు. ఛేదనలో ముంబయి 5 వికెట్లకు 222 పరుగులే చేయగలిగింది. రూథర్‌ఫర్డ్ (71 నాటౌట్; 31 బంతుల్లో 1ఐ4, 9ఐ6) టాప్ స్కోరర్. హార్దిక్ (40; 22 బంతుల్లో 6ఐ4, 1ఐ6) రాణించాడు. నిజానికి ఓపెనర్ రికెల్టన్ (37; 22 బంతుల్లో 3ఐ4, 3ఐ6) మెరుపులతో ముంబయి ఛేదన ధాటిగానే మొదలైంది. డఫీ బౌలింగ్‌లో సిక్స్‌తో ఖాతా తెరిచిన అతడు.. ఆ తర్వాత జోరు కొనసాగించాడు. రోహిత్ కూడా ఓ సిక్స్ బాదాడు. అయితే ఆరో ఓవర్లో జట్టు స్కోరు 57 వద్ద రోహిత్ (19) తొడ కండరాల గాయం వల్ల రిటైర్డ్ హర్ట్‌గా వెనుదిరిగాక ముంబయి ఇన్నింగ్స్ గతి తప్పింది. కాసేపటికే సుయాశ్.. ఒకే ఓవర్లో రికెల్టన్, తిలక్ వర్మ (1)లను ఔట్ చేసి ఆ జట్టు గట్టిదెబ్బ తీశాడు. సూర్యకుమార్ (33; 22 బంతుల్లో 5ఐ4), హార్దిక్‌ల ప్రయత్నం ఏ మాత్రం సరిపోలేదు. సాధించాల్సిన రన్‌రేట్ పెరుగుతూ పోయింది. ఈ ఇద్దరితో పాటు నమన్ ధీర్ (1)నూ కోల్పోయిన ముంబయి 16 ఓవర్లకు 157/5తో నిలిచింది. ఆ తర్వాత ఓటమి లాంఛనమే. ఆఖర్లో రూథర్‌ఫర్డ్ చెలరేగినా ఫలితం లేకపోయింది. అతడి దూకుడు ఓటమి అంతరాన్ని తగ్గించిందంతే.

టాప్ ఆర్డర్ మెరుపులతో అంతకుముందు బెంగళూరు భారీ స్కోరు సాధించింది. సాల్ట్, కోహ్లి, పాటీదార్ అర్ధశతకాలు చేశారు. టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన ఆర్సీబీకి సాల్ట్, కోహ్లి జంట అదిరే ఆరంభాన్నిచ్చింది. తొలి ఓవర్లో బౌల్ట్ బౌలింగ్‌లో డీప్ స్క్వేర్ లెగ్‌లో కోహ్లి చక్కని సిక్స్ బాదినప్పటికీ.. తొలి వికెట్ భాగస్వామ్యంలో జోరు మాత్రం సాల్ట్‌దే. కోహ్లి ధాటిగా ఆడలేకపోయాడు. అయితే చకచకా బౌండరీలు బాదిన సాల్ట్.. అయిదో ఓవర్లో విరుచుకుపడ్డాడు. శాంట్నర్ బౌలింగ్‌లో వరుసగా 6, 6, 6, 4 దంచేశాడు. ఆ తర్వాత లెగ్ స్పిన్నర్ మయాంక్ మార్కండె వేసిన వేసిన ఇన్నింగ్స్ ఎనిమిదో ఓవర్లో వరుసగా 4, 4, 4, 6తో చెలరేగిపోయాడు. ఈ క్రమంలో అతడు 25 బంతుల్లోనే అర్ధశతకం సాధించాడు. 10 ఓవర్లు ముగిసే సరికి బెంగళూరు 115/0తో తిరుగులేని స్థితిలో నిలిచింది. తర్వాతి ఓవర్లోనే సాల్ట్‌ను శార్దూల్ ఔట్ చేసినప్పటికీ ముంబయికి ఉపశమనం ఏమీ దక్కలేదు. మరోవైపు కోహ్లి నిలబడగా.. క్రీజులోకి వచ్చిన కెప్టెన్ పాటీదార్ భీకర బ్యాటింగ్‌తో విధ్వంసం సృష్టించాడు. మార్కండె ఓవర్లో మూడు సిక్స్‌లు బాదేసిన అతడు.. శార్దూల్ బౌలింగ్‌లో ఫోర్, సిక్స్ కొట్టాడు. బౌల్ట్‌నూ వదల్లేదు. అయితే రెండో వికెట్‌కు 65 పరుగులు జోడించిన కోహ్లి, పాటీదార్ వరుస ఓవర్లలో నిష్క్రమించారు. 16 ఓవర్లకు 194/3తో నిలిచిన ఆర్సీబీ.. టిమ్ డేవిడ్ (34 నాటౌట్; 16 బంతుల్లో 2ఐ4, 3ఐ6) దంచి కొట్టడంతో ఆఖరి నాలుగు ఓవర్లలో 46 పరుగులు రాబట్టింది. జితేశ్ శర్మ (10)తో నాలుగో వికెట్‌కు డేవిడ్ 37 పరుగులు జోడించాడు. బౌల్ట్ నాలుగు ఓవర్లలో 50 పరుగులు సమర్పించుకున్నాడు. మార్కండె రెండు ఓవర్లలోనే 40 పరుగులిచ్చాడు. తన తొలి ఓవర్లో 22 పరుగులిచ్చిన శాంట్నర్.. తర్వాతి మూడు ఓవర్లలో మాత్రం కట్టుదిట్టంగా బౌలింగ్ చేశాడు. బుమ్రా (0/35) వికెట్ల వేటలో విఫలమయ్యాడు.

# గుజరాత్ అలవోకగా...

## ఐపీఎల్-19లో వరుసగా రెండో విజయం



లఖ్‌నవూ : ఐపీఎల్-19లో ఆదివారం ఏకపక్షంగా సాగిన మ్యాచ్‌లో లఖ్‌నవూను గుజరాత్ 7 వికెట్ల తేడాతో చిత్తు చేసింది. 'ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్' ప్రసిద్ధ్ కృష్ణ (4/28) విజృంభించడంతో సూపర్ జెయింట్స్ 8 వికెట్లకు 164 పరుగులే చేయగలిగింది. అశోక్ శర్మ (2/32) కూడా రాణించాడు. మార్‌క్రమ్ (30; 21 బంతుల్లో 5ఐ4, 1ఐ6) మాత్రమే చెప్పుకోదగ్గ స్కోరు చేశాడు. మిగతా బ్యాటర్లెవరూ కనీసం 20 కూడా దాటలేదు. బట్లర్ (60; 37 బంతుల్లో 11ఐ4), గిల్ (56; 40 బంతుల్లో 6ఐ4, 1ఐ6) సత్తా చాటడంతో లక్ష్యాన్ని టైటాన్స్ 18.4 ఓవర్లలో 3 వికెట్లు మాత్రమే కోల్పోయి ఛేదించింది. నాలుగు మ్యాచ్‌ల్లో గుజరాత్‌కిది రెండో విజయం కాగా.. అన్నే మ్యాచ్‌లు ఆడిన ఎల్‌ఎస్‌జీ రెండో ఓటమిని ఖాతాలో వేసుకుంది.

**ఆడుతూ పాడుతూ..**

పెద్ద స్కోరు కాకపోయినా బ్యాటింగ్‌కు కాస్త కష్టంగా ఉన్న పిచ్‌పై గుజరాత్ ఓపెనర్లు గిల్, సాయి సుదర్శన్ (13) ఆరంభంలో ఆచితూచి ఆడారు. 4 ఓవర్లకు 25 పరుగులే చేశారు. కానీ షమి వేసిన అయిదో ఓవర్లో గిల్ మూడు ఫోర్లు, ఓ సిక్స్ కొట్టి స్కోరు బోర్డులో వేగం పెంచాడు. తర్వాతి ఓవర్లోనే సుదర్శన్‌ను ఔట్ చేసిన దిగ్వేశ్ లఖ్‌నవూకు బ్రేక్ ఇచ్చాడు. అయితే గిల్‌కు బట్లర్ తోడయ్యాక గుజరాత్ పని తేలికైపోయింది. ఇద్దరూ అలవోకగా షాట్లు ఆడుతూ ఇన్నింగ్స్‌ను నడిపించారు. 10 ఓవర్లకు టైటాన్స్ 86/1తో లక్ష్యం దిశగా సాగింది. అవేష్ వేసిన 12వ ఓవర్లో బట్లర్ హ్యాట్రిక్ ఫోర్లు కొట్టాడు. గిల్ సైతం వీలుచిక్కినపుడల్లా బంతిని బౌండరీ దాటించాడు. గిల్ 34 బంతుల్లో, బట్లర్ 29 బంతుల్లో అర్ధసెంచరీలు పూర్తి చేసుకున్నారు. వరుస ఓవర్లలో గిల్, బట్లర్ వెనుదిరిగినా.. గుజరాత్‌కు ఇబ్బంది లేకపోయింది. సుందర్ (21; 13 బంతుల్లో 2ఐ4, 1ఐ6), తెవాతియా (10) ఎలాంటి నాటకీయతకు చోటివ్వకుండా పని ముగించారు. జీటీ బౌలర్లలో షమి, ప్రిన్స్, దిగ్వేశ్ తలో వికెట్ తీశారు.

**లఖ్‌నవూ తడబాటు..**

200 కూడా కాపాడుకోవడం కష్టమవుతున్న నేపథ్యంలో.. లఖ్‌నవూ ఓ మోస్తరు స్కోరుకే పరిమితమైంది. ప్రసిద్ధ్ కృష్ణ గొప్పగా బౌలింగ్ చేయడం, మిగతా బౌలర్లూ కట్టుదిట్టంగా బంతులేయడంతో పంత్‌సేన పెద్ద లక్ష్యాన్ని నిర్దేశించలేకపోయింది. టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన లఖ్‌నవూకు రెండో ఓవర్లోనే ఎదురు దెబ్బ తగిలింది. సిక్స్, ఫోర్ బాది ఊపుమీద కనిపించిన మార్ష్ (11)ను ఔట్ చేశాడు రబాడ. అయిదో ఓవర్లో సిరాజ్ అద్భుతంగా బౌలింగ్ చేశాడు. మంచి లయలో కనిపించిన పంత్ (18)ను పెవిలియన్ చేర్చడమే కాక మూడు పరుగులే ఇచ్చాడు. అయితే వికెట్లు పడినా మార్‌క్రమ్ దూకుడుగా ఆడడంతో పవర్‌ప్లే ఆఖరికి సూపర్ జెయింట్స్ 60/2తో నిలిచింది. క్రీజులో నిలదొక్కుకున్న మార్‌క్రమ్‌ను, బదోని (9)ని తన వరుస ఓవర్లలో ప్రసిద్ధ్ ఔట్ చేయడంతో లఖ్‌నవూ ఇన్నింగ్స్ గాడి తప్పింది. 10 ఓవర్లలో 80/4తో నిలిచింది. ఆ తర్వాత స్కోరు బోర్డు వేగం మందగించింది. ఈ సీజన్‌లో ఏమాత్రం ప్రభావం చూపించలేకపోతున్న పూరన్ (19) రషీద్ బౌలింగ్‌లో వరుసగా రెండు సిక్సర్లు బాది లఖ్‌నవూ అభిమానుల్లో జోష్ తెచ్చాడు. అయితే తర్వాతి ఓవర్లోనే ప్రసిద్ధ్‌కు వికెట్ సమర్పించుకున్నాడు. అబ్దుల్ సమద్ (18) కూడా నిలవలేకపోయాడు. 17 ఓవర్లకు 120/6తో నిలిచిన ఎల్‌ఎస్‌జీ కనీసం 150 పరుగులైనా చేస్తుందా అనిపించింది. గత మ్యాచ్ హీరో ముకుల్ చౌదరి (18) ఈసారి మెరిపించలేకపోయాడు. అయితే షమి (5 బంతుల్లో 12) ఒక ఫోర్, సిక్స్.. అరంగేట్ర ఆటగాడు జార్జ్ లిండ్ (16) మూడు ఫోర్లు బాదడంతో లఖ్‌నవూ 160 మార్కు అందుకుంది. రషీద్ ఖాన్ వికెట్ పడగొట్టకపోయినా నాలుగు ఓవర్లలో కేవలం 25 పరుగులే ఇచ్చాడు.

# చీకటి గదిలో నిక్కీ తంబోలి కష్టమేంటి?



ప్రముఖ రియాలిటీ షో -ది 50- ద్వారా ప్రస్తుతం వార్తల్లో నిలుస్తున్న నటి నిక్కీ తంబోలి తాజాగా తన ఇన్‌స్టాలో షేర్ చేసిన ఒక రహస్య సందేశం సోషల్ మీడియాలో తీవ్ర చర్చకు దారితీసింది. తాజా పోస్ట్ లో ఎవరినీ ఉద్దేశించి నేరుగా అనకపోయినా కానీ..తను రాసిన పదాలు ఎంతో ఘాటుగా ఉన్నాయి. ఈ పోస్ట్ చూసిన అభిమానులు షోలో జరుగుతున్న అంతర్గత విభేదాల వల్లే నిక్కీ ఇలా స్పందించిందని అభిప్రాయపడుతున్నారు.

ముఖ్యంగా రియాలిటీ షోలలో కంటెస్టెంట్ల మధ్య ఉండే పోటీ, ఇగోలు, గొడవలు ఒక్కోసారి వ్యక్తిగత స్థాయికి చేరుతుంటాయి. -ది 50- షోలో ప్రస్తుతం నెలకొన్న ఉద్రిక్త పరిస్థితులు, తోటి కంటెస్టెంట్లతో ఉన్న వైరం కారణంగానే నిక్కీ ఈ రకమైన అసహనాన్ని వ్యక్తం చేసిందని నెటిజన్లు విశ్లేషిస్తున్నారు. ఈ బ్యూటీ తన మనసులోని ఆవేదనను లేదా కోపాన్ని ఈ విధంగా పరోక్షంగా బయటపెట్టినట్లు కనిపిస్తోంది.

సోషల్ మీడియాలో ఎప్పుడూ యాక్టివ్‌గా ఉండే నిక్కీ తంబోలి ఇలాంటి పోస్ట్‌లు పెట్టడం వెనుక ఏదో బలమైన కారణమే ఉంటుందని ఫ్యాన్స్ నమ్ముతున్నారు. ఈ నిగూఢమైన సందేశం -షో-లో తనపై జరుగుతున్న కుట్రలను ఉద్దేశించినదా లేక మరేదైనా వ్యక్తిగత కారణమా అనేది ప్రస్తుతానికి సస్పెన్స్‌గా మారింది. ఏదేమైనా ఈ ఇన్‌స్టా స్టోరీ ఇప్పుడు ఇంటర్నెట్‌లో విపరీతంగా వైరల్ అవుతోంది.

**నిక్కీ తంబోలి కెరీర్ అప్‌డేట్స్..**

నిక్కీ తంబోలి టాలీవుడ్ లో చీకటి గదిలో చితక్కొట్టుడు అనే చిత్రంలో నటించిన సంగతి తెలిసిందే. నిక్కీ ప్రస్తుతం తన కెరీర్‌లో బిజీగా గడుపుతోంది. సినిమాల విషయానికి వస్తే .. తను నటించిన -కబ్జా 2- స్ట్రీమ్ కి రానుంది. కొన్ని బాలీవుడ్ మ్యూజిక్ వీడియోలు, వెబ్ సిరీస్‌లు విడుదలకు సిద్ధంగా ఉన్నాయి. గ్లామర్ పాత్రలతో పాటు నటనకు ప్రాధాన్యమున్న పాత్రల కోసం ఆమె ప్రస్తుతం స్క్రిప్టులను ఎంచుకుంటోంది. దక్షిణాది సినిమాల్లో కూడా మళ్లీ మెరవడానికి నిక్కీ చర్చలు జరుపుతున్నట్లు సమాచారం. ఇక టీవీ కెరీర్ విషయానికి వస్తే.. నిక్కీకి రియాలిటీ షోలే పెద్ద ప్లస్ పాయింట్ అయ్యాయి. -బిగ్ బాస్ 14-, -ఖత్రోన్ కే ఖిలాడీ- వంటి షోలతో నిక్కీ ఇంటింటికీ పరిచయమైంది. ప్రస్తుతం -ది 50- రియాలిటీ షోలో తనదైన ముద్ర వేస్తూ టెలివిజన్ రంగంలో టాప్ సెలబ్రిటీగా కొనసాగుతోంది. గ్లామర్ షో చేయడమే కాకుండా.. తన బోల్డ్ మాటలతో కౌంటర్లతో టీవీ ఆడియన్స్‌ను అలరిస్తూ సోషల్ మీడియా క్వీన్‌గా పేరు తెచ్చుకుంది.



జెన్నీ వెడ్స్ సన్నీ 2ని ప్రమోట్ చేస్తున్నప్పుడు మేధా శంకర్ గ్రీన్ లెహంగాలో స్టన్స్ చేసింది

PENSATTA TELUGU DAILY Printed, Published, Owned by CHITAMANENI ANIL KUMAR, D.NO 1-1, RAJULA ILLA PAKKANA, VENKATAPURAM, THANAM POST, MUNGAPAKA MANDAL, ANAKAPALLI VISHAKAPATNAM, ANDHRA PRADESH 531021 ,Publishe at D.NO 1-1, RAJULA ILLA PAKKANA, VENKATAPURAM, THANAM POST, MUNGAPAKA MANDAL, ANAKAPALLI VISHAKAPATNAM, ANDHRA PRADESH 531021 . And Printed at Chaitanya Vaaradhi printers, Do.No 2-99 Bharanikam, Paravada Anakapalli, Visakhapatnam- 531 021. Editor: CHITAMANENI ANIL KUMAR, D.NO 1-1, RAJULA ILLA PAKKANA, VENKATAPURAM, THANAM POST, MUNGAPAKA MANDAL, ANAKAPALLI VISHAKAPATNAM, ANDHRA PRADESH 531021 , Cell: 99853 15759, RNI. No APTEL/2023/87729, E-mail:anilchinthamneni@gmail.com